సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 18 ఏప్రిల్ 2024 | పేజీలు 8

కమనీయం..రమణీయం

# శ్రీ సీతా రాముల కళ్యాణం..


రాంబొట్ల దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం

**కర్నూలు కల్చరర్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. అశేష భక్తజనుల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాత నగరంలోని రాంబొట్ల దేవాలయం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

మిగతా 3లో




## నేటి నుండి నామినేషన్లు

3లో

- నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
- 25వ తేది వరకు నామినేషన్ల పర్వం
- 26న పరిశీలన
- 29 వరకు ఉప సంహరణ గడువు
- కర్నూలు జిల్లాలో 17 లక్షలకు పైగా ఓటర్లు
- నంద్యాల జిల్లాలో 22 లక్షలు
- కర్నూలు కలెక్టరేట్‌లో పాణ్యం
- నియోజకవర్గ నామినేషన్లు

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నేటి నుండి ఓట్ల పండుగ ప్రారంభం కాబోతోంది. గత నెల ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా, నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. కర్నూలు, నంద్యాల జిల్లాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేయనున్నారు. దీంతో నేటి నుండి ఈ నెల 25వ తేదీ వరకు ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టం ప్రక్రియ జరగబోతోంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన నిర్వహిస్తారు. 29వ తేదీ వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 2 పార్లమెంట్ స్థానాలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆదివారం, సెలవు దినాలు మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల లోగా నామినేషన్లను ఆయా రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరిస్తారు. 3 గంటలలోగా వచ్చిన వారందరి నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. 3 గంటల తర్వాత వచ్చే వారి నుండి నామినేషన్లు స్వీకరించేది లేదని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ డాక్టర్ సృజన చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ నామినేషన్లు సమర్పించే వెసలుబాటు ఉంది. సువిధ పోర్టల్‌లో నామినేషన్ దాఖలు చేసినా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ల ఘట్టం చివరి రోజులోగా ఫిజికల్‌గా నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. కర్నూలు, నంద్యాల రెండు జిల్లాల పరిధిలో ఉన్న పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లను కర్నూలు కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు.




## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్



3లో

## నామినేషన్లకు సర్వం సిద్ధం

- సిద్ధమైన కర్నూలు కలెక్టరేట్,మున్సిపల్ కార్యాలయం


ఏర్పాటు చేసిన బారికేడ్లు

2లో

పితృవాక్కు పరిపాలకుడు

## శ్రీరాముడు

- అంగరంగ వైభవంగా శ్రీరాములోరి వివాహ మహోత్సవం
- ఆలయాల్లో ముస్తాబైన శ్రీ సీతాసమేత రామ లక్ష్మణులు


శ్రీబాలాజీ కాంప్లెక్స్‌లో ముస్తాబైన శ్రీసీతాసమేత రాముల వారు

2లో

ప్రజల కష్టాలు

## తీరిపోవాలి

16లో

స్థానికేతరుల అడ్డా

## శ్రీశైలం



శ్రీశైలం నియోజకవర్గం

- నాటి ఆత్మకూరు నేటి శ్రీశైలం
- ఉప ఎన్నికలకు -స్వతంత్రులకు చోటివ్వని నియోజకవర్గం
- ముగ్గురికి మంత్రి వర్గంలో అవకాశం
- ఏకగ్రీవాలు లేని నియోజకవర్గం
- మొదటి ఎమ్మెల్యే ఆత్మకూరు వెంగళ్‌రెడ్డి-ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- అత్యధికం శిల్పా-అత్యల్పం ఏరాసు

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నక్సల్స్ ప్రాబల్యం కలిగిన శ్రీశైలం నియోజకవర్గం స్థానికేతరులకు అడ్డాగా మారింది. నియోజకవర్గాల పునర్విభజనలో ఆత్మకూరు కనుమరుగై శ్రీశైలంగా అవతరించింది. రెండు కుటుంబాల మధ్య రాజకీయ పోరుకు వేదికైంది. తాజాగా శిల్పా చక్రపాణిరెడ్డి శ్రీశైలంలో పాగా వేయడంతో రాజకీయం బుడ్డా వర్సెస్ శిల్పాగా మారింది. స్వతంత్ర అభ్యర్థులతోపాటు ఉప ఎన్నికలకు నియోజకవర్గం చోటు ఇవ్వలేదు. ముగ్గురికి మంత్రి వర్గంలో అవకాశం లభించింది. ఏకగ్రీవాలు లేని నియోజకవర్గంగా గుర్తింపు పొందింది. ఒక్కప్పటి నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో ఆత్మకూరు కొనసాగింది. 1978లో ఆత్మకూరు నియోజకవర్గం ఏర్పడింది. నందికొట్కూరు నియోజకవర్గ సమయంలో ఆత్మకూరు, వెలుగోడు, బండిఆత్మకూరు మండలాలతోపాటు ప్రస్తుత నందికొట్కూరు నియోజకవర్గంలోని మండలాలు కొనసాగాయి. 2009 నియోజకవర్గ పునర్విభజనలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోకి ఆత్మకూరు, వెలుగోడు, శ్రీశైలం, సున్నిపెంటతోపాటు నంద్యాల నియోజకవర్గ పరిధిలోని బండిఆత్మకూరు, మహానంది మండలాలతో శ్రీశైలం నియోజకవర్గంగా ఏర్పడింది. మొత్తం 10 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారందరూ స్థానికేతరులు కావడం విశేషం. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన

మిగతా 3లో


బుడ్డా వెంగళ్‌రెడ్డి


బుడ్డా సీతారామిరెడ్డి


బుడ్డా రాజశేఖర్‌రెడ్డి


ఏరాసు ప్రతాప్‌రెడ్డి


శిల్పా చక్రపాణిరెడ్డి

# పితృవాఖ్య పరిపాలకుడు శ్రీరాముడు

- అంగరంగ వైభవంగా శ్రీరాములోరి వివాహ మహోత్సవం
- ఆలయాల్లో ముస్తాబైన శ్రీసీతాసమేత రామ లక్ష్మణులు


మూలవిరాట్‌లకు పట్టువస్త్రాలను సమర్పిస్తున్న ఆలయ నిర్వాహకులు


జర్నలిస్టు కాలనీ వద్ద శ్రీరాముల వారి కళ్యాణోత్సవం జరుగుతున్న దృశ్యం


ఎమ్మెల్యే శిల్పా రవిని సన్మానిస్తున్న శ్రీభగవత్ సేవా సమాజ్ సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:**
పితృవ్వాఖ్య పరిపాలకుడు శ్రీరాముడు కళ్యాణోత్సవం చేస్తే సకల శుభాలు కలుగుతాయని రామాయణం చెబుతుంది. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రమూర్తి దశరథుని కుమారునిగా జన్మించినట్లు వాల్మీకి రామాయణం మనకు తెలుపుతున్నది. అందువల్ల ఈ పుణ్యదినమే మనం అనాదిగా శ్రీరామనవమి పండుగగా జరుపుకుంటున్నాం. ఆయన కళ్యాణమంటే అది లోక కల్యాణకారకం. శ్రీరాముని శాసనం భూమండలం అంతటా వ్యాపించి ఉన్నందున ఆయనను మనం సార్వభౌమునిగా అభిషేకిస్తాం, ఆరాధిస్తాం ఆయన సకల చరాచర జగత్తును పాలిస్తూ సర్వదా నివసించిన అద్వితీయుడు శ్రీరాముడు. బుధవారం పట్టణంలోని శ్రీరాముడి ఆలయాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. రాములోరి కళ్యాణం చూడడానికి భక్తజనం కళ్యాణం జరిగే ఆలయాలకు వెళ్లి వీక్షించారు. తమ ఇళ్ళల్లో శ్రీసీతా సమేత రాముల వారి పటంకు పూజాదికాలు చేసి వడపప్పు, పెసరపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించారు. సంజీవనగర్ రామాలయం ఆవరణంలో లోగిళ్లు ఏర్పాటు చేసి పెళ్లి మంటపంలో శ్రీసీతా సమేత రాముల వారిని ఆశీనులను చేసి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. సుదీంద్రావారి ఆచార్యత్వంలో స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా సమయం 12గంటలకు తాళికట్టే దృశ్యంను భక్తజనం కనులారా ఆద్యంతం తిలకించారు. ఉగాది తరువాత వచ్చే మొదటి పండుగ శ్రీరామనవమి పండుగ కాబట్టి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిచి తమ మొక్కులు చెల్లించుకుంటారు. అలాగే బాలాజీ కాంప్లెక్స్‌లో వెలసిన శ్రీరాముడి ఆలయం, అమ్మవారిశాలలో వెలసిన శ్రీరాముడి ఆలయం, శ్రీఆంజనేయస్వామి కోదండ రామాలయంలో, ఎస్‌బిఐ కాలనీ, ఎన్‌జీఓ కాలనీ, కోటవీధి, పొన్నాపురం కాలనీ, సంగపేట, కల్పనా సెంటర్ రామాలయం, మూలసాగరం ఆలయాల్లో శ్రీసీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సంజీవనగర్ రామాలయంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. వీరికి భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో పండితులు ఆశీర్వచనాలు చేశారు. అనంతరం 1గంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


శ్రీబాలాజీ కాంప్లెక్స్‌లో ముస్తాబైన శ్రీసీతాసమేత రాముల వారు


వివాహ వేడుకలకు హాజరైన భక్తులు


సంజీవనగర్ రామాలయలలో శ్రీరాములోరి వివాహతంతు జరుగుతున్న దృశ్యం


వివాహ సుమూహర్తం కావడంతో తాళికట్టే దృశ్యం

## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

**కర్నూలు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ప్రజలను కోరారు. నగరంలోని 24వ వార్డు లక్ష్మీ నగర్, మద్దూర్ నగర్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటి ంటికి వెళ్లి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాల న్నారు. కర్నూలును అభివృద్ధి చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని.. తనను గెలిపి స్తే ప్రజలందరికీ మేలు చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లపాటు పాలించిన వైసీపీ కర్నూల్‌లో ఎక్కడ చూసినా సమస్యలనే మిగిల్చిందని మండిపడ్డారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్య స్తంగా ఉందని.. తాగునీరు సమయానికి రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నగరవాసులకు సరిపడా నీటిని నిలువ చేసుకునేందుకు ఎస్ఎస్ ట్యాంక్ తప్పా.. మరొక ప్రత్యాయం లేదన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు చెక్ డ్యామ్ కట్టాలని జీవో తీసుకువచ్చారని.. అయితే ఆయన ఓడిపోయిన తర్వాత వచ్చిన పాలకులు ఆ జీవో గురించి పట్టించుకోలేదన్నారు. తాను గెలిచిన తర్వాత ఐదేళ్లలో కర్నూ లు ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. పేద ప్రజలు ఇబ్బందులు లేకుండా జీవనం సాగించేలా తమ ప్రభుత్వ పాలన ఉంటుంద న్నారు. ఇక కర్నూలు ప్రజల అవసరాలు, ఆలోచనలను బట్టి తాను ఆరు గ్యారెంటీలు తీసుకువచ్చానని చెప్పారు. ఐదేళ్లలో వీటిని తప్పకుండా అమలు చేస్తానన్నారు. అధికారం లో ఉన్నా, లేకపోయినా కర్నూల్ ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు. అయితే పవర్ ఉంటే మరింత ఎక్కువ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని టీజీ భరత్ తెలిపారు. స్థానికంగా ఉండి కర్నూలు ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి అయిన తనకు తప్పకుండా ఓటు వేయాలని ఆయన కోరారు.

**టీజీ భరత్ కు ఘన స్వాగతం :** టీజీ భరత్ భరోసా యాత్ర పేరుతో లక్ష్మీ నగర్‌లో పర్యటించిన టీజీ భరత్‌కు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. యాత్ర ప్రారంభం నుంచి మహిళలు మంగళహారతులు ఇచ్చి ఆయనను వీధి వీధి వద్ద ఆయనకు స్వాగతం పలికా రు. ఏ వీధికి వెళ్లినా పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగుదేశం తమ ఇంటి పేరు లాంటిదని తాము ఉన్నంతవరకు సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని మహిళలు ఆయనతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవణమ్మ, సీనియర్ నాయకులు స్వామి రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బషీర్, జనసేన ఇంఛార్జి అర్షద్, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, ఆర్జా రామకృష్ణ, పర్వీనీసా, ఉపేంద్ర, విశ్వనాథ్, సునీల్, ఎల్లప్ప, గుణ, షేక్షా, భాను, జ్యోతి, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, టీడీపీ సీనియర్ నాయకులు, బూత్ ఇంఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లకు సర్వం సిద్ధం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. ఇందుకు సంబం ధించి గురువారం నుంచి ఏప్రిల్ 25వతేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కా నుంది. ఇందుకోసం జిల్లా కలెక్టర్ జి.సృజన ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టరేట్ చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉదయం 11.00గంటల నుంచి మధ్యాహ్నం 3.00గంటల వరకు నామినేషన్లు స్వీకరించ నున్నారు. నామినేషన్ల సమయంలో ఏమైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీక రించనున్నారు. కర్నూలు పార్లమెంటుతో పాటు 8నియోజకవర్గాలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు.


ఏర్పాటు చేసిన బారికేడ్లు


సీసీ కెమెర్లాను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## కబ్జాకు గురైన ప్రభుత్వ బోరు..?

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని ముచ్చిగేరి గ్రామం ప్రజల యొక్క దాహార్తిని తీర్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల లక్షలాది రూపాయలు వెచ్చించి మంచి నీటి చేతి పంపు బోరువేయించింది. అయితే ఆచేతి పంపుబోరును అధే గ్రామానికి చెందిన వ్యక్తి మంచినీటి బోరునుకబ్జాచేసి తన ఇంటిఅవసరాలకు వినియోగించు కుంటున్నాట్లు విశ్వసనీయ సమా చారం.అంతేకాకుండా బోరుఅన్యాక్రాంతంఅవుతున్న కనీసం గ్రామ సర్పంచ్‌గాని. పంచాయతీ కార్యదర్శి కాని ఏమాత్రం పట్టించుకోవ డం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైన గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి మంచినీటి బోరును కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే మంచినీ టి బోరు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండేటట్లు చూడాలని గ్రామస్తులు అధికారుల నుకోరుతున్నారు.


ముచ్చిగేరిలో కబ్జాకు గురైన మంచినీటి బోరు

# స్థానికేతరుల అడ్డా శ్రీశైలం

(మొదటి పేజి తరువాయి)

నందికొట్కూరు వాస్తవ్యుడు ఆత్మకూరు వెంగల్‌రెడ్డి(కొక్కరంచ) ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గా, ఎన్టీఆర్ మంత్రివర్గంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా వెంగల్ రెడ్డి కరువు మంత్రిగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏరాసు ప్రతాప్‌రెడ్డి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా పని చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలను అందిస్తూ వస్తుంది. 1978లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్మకూరు వెంగల్‌రెడ్డి, జనతా అభ్యర్థి డా. టి. రంగసాయిపై గెలుపొందారు. 1983, 1985 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బుడ్డా వెంగల్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులు బి. జంగంరెడ్డి, జి నాగలక్ష్మిరెడ్డిపై గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా బుడ్డా వెంగల్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి వంగాల శివరామిరెడ్డిపై గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. 1994లో ఏరాసు కుటుంబం నుంచి రెండవతరం నాయకుడుగా ప్రతాపరెడ్డి రాజకీయ ఆరంగేట్రం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాపరెడ్డి టీడీపీ అభ్యర్థి బుడ్డా వెంగల్‌రెడ్డిపై గెలుపొందారు. బుడ్డా వెంగల్‌రెడ్డిని నక్సల్స్ హత మార్చడంతో ఆయన కుమారుడు బుడ్డా సీతారామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బుడ్డా సీతారామిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాప్‌రెడ్డిపై గెలుపొందారు. 2004 ఎన్నికల నాటికి బుడ్డా సీతారామిరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో బుడ్డా వెంగల్‌రెడ్డి రెండవ కుమారుడు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సతీమణి బుడ్డా శైలజ టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాప్‌రెడ్డి చేతిలో ఓటమి చెందారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఏరాసు ప్రతాప్‌రెడ్డి పోటీ చేయగా టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పై గెలుపొందారు. 2014 ఎన్నికల్లో అప్పటి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా మోహన్‌రెడ్డి తమ్ముడు శిల్పా చక్రపాణిరెడ్డి ఆత్మకూరు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిపై గెలుపొందారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లాలో కాతా తెరిచింది. అందులో శ్రీశైలం నియోజకవర్గం ఒకటి. 2016లో బుడ్డా తెలుగుదేశం పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరుపున గెలుపొందిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి బరిలో దిగగా వైసీపీ అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి పోటీ చేసి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో ఏరాసు ప్రతాప్‌రెడ్డి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై అత్యల్ప ఓట్లతో 4307 గెలిచారు. 2019 ఎన్నికల్లో శిల్పా చక్రపాణిరెడ్డి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై అత్యధిక ఓట్లు 38427 ఓట్లతో గెలుపొందారు. బుడ్డా కుటుంబ సభ్యులు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా ఏరాసు ప్రతాపరెడ్డి మూడు సార్లు గెలుపొందారు. నందికొట్కూరుకు చెందిన వెంగల్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డిలు ఒకసారి గెలుపొందారు. మొదటి ఎమ్మెల్యే ఆత్మకూరు వెంగల్‌రెడ్డిది నందికొట్కూరు కాగా, అప్పటి కోవెలకుంట్ల నియోజకవర్గం ఉయ్యాలవాడకు చెందిన బుడ్డా కుటుంబం ఆత్మకూరుకు వలస వచ్చారు. వేల్పునూరులో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని ఆత్మకూరు కేంద్రంగా రాజకీయాల్లోకి వచ్చారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలం కొండసుంకేసుల గ్రామానికి ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి 2014 ఎన్నికలకు ముందు శ్రీశైలం రాజకీయాల్లోకి వచ్చారు. 2004, 2009 నంద్యాల రాజకీయాల్లో చక్రం తిప్పిన చక్రపాణిరెడ్డి ప్రత్యక్ష రాజకీయ ఆరంగేట్రానికి శ్రీశైలం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. శ్రీశైలం నియోజకవర్గం నుంచి స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలుపొందుతూ వస్తున్నారు. ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా నాల్గవసారి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మూడవసారి శిల్పా చక్రపాణిరెడ్డి తలపడుతున్నారు.

| సం. | అభ్యర్థి | పార్టీ | అభ్యర్థి | పార్టీ | మెజార్టీ |
|---|---|---|---|---|---|
| 1978 | ఎ. వెంగళరెడ్డి | కాంగ్రెస్ | డా. టి. రంగసాయి | జనతా | 22562 |
| 1983 | బుడ్డా వెంగళరెడ్డి | టీడీపీ | బి. జంగంరెడ్డి | కాంగ్రెస్ | 15772 |
| 1985 | బుడ్డా వెంగళరెడ్డి | టీడీపీ | జి. నాగలక్ష్మిరెడ్డి | కాంగ్రెస్ | 7135 |
| 1989 | బుడ్డా వెంగళరెడ్డి | కాంగ్రెస్ | శివరామిరెడ్డి | టీడీపీ | 25021 |
| 1994 | ఏరాసు ప్రతాపరెడ్డి | కాంగ్రెస్ | బుడ్డా వెంగళరెడ్డి | టీడీపీ | 6029 |
| 1999 | బుడ్డా సీతారామిరెడ్డి | టీడీపీ | ఏరాసు ప్రతాపరెడ్డి | కాంగ్రెస్ | 19038 |
| 2004 | ఏరాసు ప్రతాపరెడ్డి | కాంగ్రెస్ | బుడ్డా శైలజ | టీడీపీ | 16230 |
| 2009 | ఏరాసు ప్రతాపరెడ్డి | కాంగ్రెస్ | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | టీడీపీ | 4037 |
| 2014 | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | వైఎస్సార్‌సీపీ | శిల్పా చక్రపాణిరెడ్డి | టీడీపీ | 4861 |
| 2019 | శిల్పా చక్రపాణిరెడ్డి | వైఎస్సార్‌సీపీ | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | టీడీపీ | 38427 |

(మొదటి పేజి తరువాయి)

ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు హాజరయ్యారు.

**సూర్యనారాయణస్వామి దేవాలయంలో:**

నగరంలోని సూర్యనారాయణస్వామి దేవాలయంలో బుధవారం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ప్రధాన కళ్యాణకర్తలుగా రమేష్‌బాబు, నాగమణి, వెంకటేష్ తులసి, గోపాల్‌శెట్టి ప్రతిభ పాల్గొన్నారు. కళ్యాణంలో రామ నామ సంకీర్తన, నృత్యం, మాల మార్పి, ఆక్షింతలు స్వీకరించి కళ్యాణం జరిపించారు. అనంతరం వితరణ సేవలో పాల్గొని తీర్థప్రసాదాలు అందజేశారు.

## కమనీయం..రమణీయం శ్రీ సీతా రాముల కళ్యాణం..



హాజరైన మహిళలు



సూర్యనారాయణ దేవాలయంలో కళ్యాణోత్సవ దృశ్యం



కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు

(మొదటి పేజి తరువాయి)

# నేటి నుంచి నామినేషన్లు

**ఆర్వో సమక్షంలోనే పోస్టల్ బ్యాలెట్ :** ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో మార్పులు చేశారు. గతంలో బ్యాలెట్‌ను పోస్టులో పంపించే వారు. తాజాగా ఎన్నికల కమిషన్ నిబంధ నల మేరకు రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కౌంటర్‌లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సి ఉంటుందని కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం కర్నూలు జిల్లాలో 14 వేల దరఖాస్తులు వచ్చాయని ఆమె చెప్పారు. ఎసెన్షియల్ సర్వీసెస్, ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఇస్తామని ఆమె చెప్పారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో పని చేసే వారికి మాత్రమే పోస్టు ద్వారా బ్యాలెట్ పంపడం, తీసుకోవడం చేస్తామని కలెక్టర్ చెప్పారు.

**వయో వృద్ధులకు ఇంటి వద్దే ఓటింగ్ :** వయో వృద్ధులకు ఇంటి వద్దే ఓటింగ్ ప్రక్రియను నిర్వహించబోతున్నారు. పోస్టల్ బ్యాలెట్ తరహాలోనే వారికి బ్యాలెట్ ఇచ్చి ఆర్వోలు ఓటు వేయించేందుకు ఏర్పాట్లు చేశాలరు. ఇందుకు సంబంధించిన ఫారంలను నేటి నుండి 21వ తేదీ లోగా బిఎల్‌ఓ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. ఇతరులు ఇచ్చే ఫామ్‌లను స్వీకరించబోరు. దరఖాస్తు చేసుకున్న వృద్ధుల కోసం ఇంటి వద్దకు వచ్చే రిటర్నింగ్ అధికారి అక్కడే కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయిస్తారు. ఇలా ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్యను ఆయా రాజకీయ పార్టీలకు తెలియజేస్తామని కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సృజన వెల్లడించారు.

**ఓటరు స్లిప్పులు ఇవ్వనున్న అధికారులు :** మే నెల 10వ తేదీ లోపు ఓటర్లకు ఓటర్ స్లిప్పులను అధికారులే అందజేయనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40లక్షల ఓటరుల స్లిప్పులను పంపిణీ చేయాల్సి ఉంది. ఓటర్ స్లిప్‌లను అనధికారికంగా పంపిణీ చేయకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, గర్భిణీ స్త్రీలు క్యూలైన్లలో వేచి ఉండకుండా చూసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సోషల్ మీడియా ప్రచారానికీ ఎంసిఎంసి నుండి అనుమతి తప్పనిసరి :** సోషల్ మీడియా, వాట్సాప్ స్టేటస్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్‌టీవీల్లో స్క్రోల్స్, సినిమా హాళ్లలో, ప్రైవేట్ ఎఫ్‌ఎం రేడియోల్లో, ఎలక్ట్రానిక్ పత్రికల్లో రాజకీయ ప్రకటనలు, ప్రసారాలు తదితర వాటిని ఎంసిఎంసి నుండి ప్రీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. అలాగే మొబైల్ నెట్‌వర్క్‌లో బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లకు కూడా ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని చీఫ్ ప్లానింగ్ అధికారి కార్యాలయంలో ఎంసిఎంసి సెల్ ఏర్పాటు చేశారు.

**200 మీటర్ల దూరంలో వాహనాలు ఆపివేయాల్సిందే :** నామినేషన్లు వేసేందుకు వెళ్లే అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 200 మీటర్ల దూరంలో వాహనాలను ఆపివేసి కాలి నడకన వెళ్లి నామినేషన్ సమర్పించాల్సి ఉంటుంది. ఎటువంటి పరిస్థితిలోనూ వాహనాలను ఆర్‌ఓ కార్యాలయ సమీపంలోకి అనుమతించరు.

**జిల్లాలోని అన్ని కేంద్రాల్లోనూ వెబ్‌కాస్టింగ్ కోరిన కర్నూలు జిల్లా కలెక్టర్ :** కర్నూలు జిల్లాలోని 2,204 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు అనుమతించాలని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేయగా, ఇప్పుడు 100 శాతం కావాలని కోరడం విశేషం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100శాతం వెబ్‌క్యాస్టింగ్ అడిగిన జిల్లాల్లో తిరుపతి ఒకటి కాగా, కర్నూలు మరొకటి. సహజంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఎన్నికల కమిషన్ అనుమతినిస్తుంది. వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ఇస్తుందని, ఆ వెను వెంటనే పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ ఎక్కడ ఏర్పాటు చేస్తా మొత్తం పోలింగ్‌ను కవర్ చేసే అవకాశం ఉంటుందో గమనించి సెక్టోరియల్ అధికారులు ఐడెంటిఫై చేసి పెట్టుకోవాలని కలెక్టర్ సృజన అధికారులకు సూచించారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసిన తర్వాత జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూమ్, కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేయనున్న ఎల్‌ఇడి స్క్రీన్లతో పాటు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అదికారులకు కూడా లైవ్ ఫీడ్ వెళ్లాలని నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సృజన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

**ఉమ్మడి జిల్లాలో అన్ని చోట్లా ద్విముఖపోటీ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ అధికార వైకాపా, ఎన్‌డిఏ (తెదేపా, భాజపా, జనసేన) అభ్యర్థుల మధ్యే పోటీ జరగబోతోంది. రెండు పార్లమెంట్ స్థానాలు, 14 నియోజకవర్గాల్లో ఇప్పటికే ఆయా పార్టీలు అభ్యర్థుల ఎంపికను పూర్తి చేశాయి. కర్నూలు పార్లమెంట్ స్థానానికి రెండు పార్టీలు బడుగు వర్గాలకు చెందిన అభ్యర్థులను ఎంపిక చేయగా, కాంగ్రెస్‌పార్టీ కూడా బిసి అభ్యర్థినే బరిలోకి దించుతోంది. నంద్యాల పార్లమెంట్ స్థానానికి రెండు పార్టీలూ రెడ్డి సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ఐదుగురు మహిళలు ఈ మారు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో డోన్ నియోజకవర్గం కీలకంగా కనిపిస్తోంది. ఇక్కడి నుండి రాష్ట్ర మంత్రివర్గంలో కీలక పాత్ర పోషిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్ వైసీపీ అభ్యర్థిగా తిరిగి బరిలో నిలుస్తుండగా, కేంద్ర రైల్వే శాఖ మాజీ సహాయ మంత్రి, తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి తెదేపా అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కర్నూలు జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించిన గుమ్మనూరు జయరాంకు వైకాపా టికెట నిరాకరించడంతో తెదేపాలో చేరిన ఆయన పక్క జిల్లా అనంతపురంలోని గుంతకల్లు నుండి బరిలోకి దిగుతున్నారు.

# ప్రజలు సుఖశాంతులతో ఉండాలి..ఎమ్మెల్యే గంగుల నాని





**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలు సుఖశాంతుల తో ఉండాలని శ్రీరామనవమి సందర్భంగా సీతారాములను కోరుకో వడం జరిగిందని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. బుధవార ం శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని కోదండ రామాల యంలో ఆయన సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయనను అర్చకులు ఆశీర్వదించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండా లని మన ప్రాంతం పాడి పంటలతో కళకళలాడాలని భగవంతుని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాధమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**భూమా కిషోర్ రెడ్డి పూజలు :** ఆళ్లగడ్డ తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి శ్రీరామనవమిని పురస్కరించుకొని పూజలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న రామాలయంలో సీతారామ సమేత లక్ష్మణ ఆంజనేయులకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దేవుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్న వీరశైవమఠం పీఠాధిపతి శివయ్యస్వామి దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడు కలు ఘనంగా జరుపుకున్నారు. గాజులదిన్నె, క లుమాల, అలువా ల చిన్న మరివీడు, పెద్దమరివీడు, వేముగోడు, పుట్టపాశం, బైలుప్ప ల, అగ్రహారం, గంజహల్లి, ఐరన్బండ, ఎన్నెకండ్ల, గ్రామాలతో పాటు మిగత గ్రామాల్లో ఈ వేడుకలు ఘనంగా గ్రామస్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఉద యంనుంచి శ్రీరామ, ఆంజనేయస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆంజ నేయస్వామి దేవాలయం నందు వీరశైవమఠం పీఠాధిపతి శివయ్య స్వామి, శ్రీరామ దేవాలయం నందు జిల్లా టీడీపీ కార్యదర్శి ప్రబాక ర్నాయుడు. శ్రీ చింతలాముని నల్లారెడ్డి దేవాలయంలో గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మధ్యహ్నానం అభిజిత్ లగ్నం నందు పురోహితులు శాస్త్రోక్తంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాములకు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారికళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజే శారు. సాయంత్రం గోనెగండ్ల గ్రామ పురవీదుల గుండా స్వామివా రి ఉత్సవ విగ్రాహాలను ఊరేగించారు. అనంతరం ఆంజనేయస్వా మి దేవాలయం నందు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఆదరించండి..బుగ్గన అర్జున్ రెడ్డి

**డోన్ రూరల్ ,మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిని ఆదరించి వైసిపికి ఓటు వేయాలని బుగ్గన అర్జున్ రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని 14 వార్డులో జరిగిన ఎన్నికల ప్రచారానికి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి పాల్గొన్నారు .ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను,పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించుకుంటూ మరలా గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని తన తండ్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఫ్యాను గుర్తుకు ఓటేసి మరలా గెలిపించాలని కాలనీవాసులకు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , కౌన్సిలర్ టీ ఈ లక్ష్మి ,గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ టీ ఈ కేశవయ్య గౌడ్ ,మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు గారు,నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ 13వ వార్డు కౌన్సిలర్ టి ఈ దినేష్ గౌడ్ ,పట్టణ యూత్ అధ్యక్షుడు ఆర్.ఈ.



రాజ వర్ధన్ ,కౌన్సిలర్లు సుకన్య ,మహేశ్వర్ రెడ్డి, నాగేంద్ర,ఆర్ట్ రమణ, సుంకన్న,వెంకట్రాముడు, సుంకన్న, శరత్,వైసీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి,కటికమహేష్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

**వెల్దుర్తి,మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ వైకాపా నాయకులు బుధ వారం పత్తికొండ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు సమక్షం లో తెదేపాలోచేరారు.స్థానిక తెదేపా కార్యాలయంలో శ్రీరంగాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బాలహనుమంతు (మాజీ ఎంపిటిసి), బాల చిన్న రంగస్వామి, బాల వెంకటరమణ, బాల నడిపి రంగస్వామి, మేకలరామచంద్రుడు, శివ, సుధాకర్ పాటు 40 కుటుంబాలు తెదేపాలో చేరినట్లు జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు తెలిపారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి కెఇ శ్యాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెదేపా గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెదేపాలో చేరిన వారు మాట్లాడుతూ వైకాపా విధానాలు నచ్చక తెదేపాలో చేరామన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. పత్తికొండలో కెఇ శ్యాంబాబు గెలుపుకు కష్టపడి పనిచేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి. ఇ. బలరాంగౌడ్, మాజీ ఎంపిపి యల్.ఇ. జ్ఞానేశ్వర్ గౌడ్, సూదేపల్లి జయరాముదు, గుంటుపల్లి ఈదులవెంకటరాముడు,రామాంజనేయులు, రామచంద్రనాయుడు. బజారు. మాజీ జడ్పీటిసి ఐజయ్య, రాజునాయక్, రాఘవేంద్రగౌడ్, శ్రీనాథ్. నాయకంటే గిడ్డయ్య, హరి, రాంబాబు, గోపాల్, చందు, బిజెపి నాయకులు కోటియాదవ్, బాల లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు బాబి పద్మనాభం, హరి, ఇబ్రహీం, ముల్లబషీర్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

# శ్రీరామనవమి సందర్భంగా పూజలు

పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మెన్ శ్రీనాథ్ రెడ్డి



పూజలో నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :**

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని పేరాయపల్లె గ్రామంలో బుధవా రం కోదండ రామాలయ కమిటీ చైర్మన్, సీనియర్ న్యాయ వాది ఆర్ శ్రీనాథ్‌రెడ్డి పూజలో నిర్వహించా రు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయలకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి ఆయనను ఆల య మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి



టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కౌలుట్లయ్యనాయుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** టీడీపీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి కోరినట్లు జిల్లా టీడీపీ సంస్కృతి విభాగం ప్రధాన కార్యదర్శి కౌలుట్లయ్యనాయుడు తెలిపారు. బుధవారం కర్నూలు టీడీపీ కార్యాల యం నందు తిక్కారెడ్డిని కలిసి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం తిక్కారెడ్డి వారితో జిల్లాలో ప్రతి టీడీపీ అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేసేలా చూడాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక

**అభివృద్ధి సంక్షేమం టిడిపితోనే సాధ్యం**



**డోన్,మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమ ం టిడిపితోనే సాధ్యమని లక్ష్మిపల్లె గ్రామానికి చెందిన జి సుధాకర్ తో పాటు 20 కుటుంబాలు అనుచరుల తో బుధవారం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి సంక్షేమం ప్రజలకి అందిస్తామని అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీలో భాగంగా లక్ష్మి పల్లె గ్రామం లో పర్యటించారు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగలేదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలు నట్టేట ముంచారని వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు ఇప్పటికైనా ప్రజలు మేలు కొని చంద్రబాబు నాయుడు నీ సీఎం చేసుకుంటే రాష్ట్రం బాగుంటుందని అన్నారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్తున్నాడు తప్ప గ్రామాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆమె అన్నారు ఇప్పటికైనా ప్రజలు మేలుకొని సూర్యప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**- కన్నుల పండువగా సీతారాముల కల్యాణం -ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్త'జనం'**

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శ్రీరామ నవమి వేడు కలను బుధవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవ మి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపం డువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్‌కాం తులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పా ట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాల ను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు



## ఇరిగెల సమక్షంలో వైసిపి వీడి జనసేనలో చేరిక



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు బుధవారం జనసేన పార్టీ తాలూక ఇంచార్జ్ ఇరిగేల రామ పుల్లారెడ్డి ,ఇరిగెల బ్రదర్స్ సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ నుండి జనసేన పార్టీలో చేరారు.ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పెనుగొండ హుస్సేనయ్య ,నరసింహుడు, ఓబులేసు ,పి దస్తగిరి, చిన్న వీరన్న ,ఈశ్వరయ్య లతో పాటు 15 కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగల సూర్యనారాయణ రెడ్డి , ఇరిగల విశ్వనాథ రెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి ,ఇరిగెల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశాలలో గంగుల ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న గంగుల

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.. అందులో భాగంగా బుధవారం మండలంలోని మిట్టపల్లి గ్రామంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని ఎంతో అభివృద్ధి చేశారని.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. అందువల్ల వచ్చే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే నానిని మరోసారి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి, మిట్టపల్లి గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరిక



**క్రిష్ణగిరి,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని కోయిలకొండ గ్రామానికి చెందిన టీడీపీ ,జనసేన కార్యకర్తలు బుధవారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్రెడ్డి చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారని ఆమె తెలిపారు.గ్రామానికి చెందిన మారెళ్ల వీరేష్,బోదపాడు సురేష్,లాలప్ప, కార్తీక్,నాగార్జున,శివక్రిష్ణ,శివా,చిన్నిక్రిష్ణ,మఠం దివ్యకుమార్,మల్లక్క గారి మల్లికార్జున ,వడ్డె రాముడు,బయటిగేరి సతీష్,బయటిగేరి మాదన్న,ఇంకా పలువురు వైసీపీ పార్టీలో చేరారు.

## భూమా అఖిలప్రియ సమక్షంలో 20 కుటుంబాలు తెదేపాలో చేరిక

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మాజీ మంత్రి, ఆళ్లగడ్డ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ సమక్షంలో బుధవారం గీతా వీధికి చెందిన పలువురు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. గీతా వీధికి చెందిన డాక్టర్ లక్ష్మీనరసింహ, షేక్ ఆసిఫ్ హుస్సేన్, బోరగాల్ల సిద్దార్థ, మహమ్మద్ రఫీ, జీవన్ బాబు, అల్తాఫ్, విజయ్ కుమార్ మరియు వారి అనుచర వర్గం తో పాటు 21 కుటుంబాలు వైకాపాను వీడి టిడిపిలో చేరాయి. వారికి కలువ కప్పి భూమా అఖిలప్రియ పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి సంక్షేమం రెండు టిడిపితోనే సాధ్యమని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే టిడిపిని గెలిపించాలన్నారు.



# జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనం

**ఉమ్మడి మేనిఫెస్టోతో ప్రజల జీవితాల్లో వెలుగు**

**ప్యాపిలి ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాక్షస పాలనను తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని, జగన్ పాలనలో వ్యవస్థలన్ని నాశనం అయ్యాయని డోన్ టీడీపీ ఉమ్మడి యెమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డీ అన్నారు. బుధవారం మండలంలోని డి. రంగాపురం, బోయవండ్లపల్లి, రాచ వాండ్లపల్లి, జక్కసానికుంట్ల గ్రామాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరావుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి కోట్ల మాట్లాడుతూ చంద్రబాబు రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. మేనిఫెస్టోలోని నిరుద్యోగభృతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నెలకు 1500ల లబ్ది, ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఇంటింటికి మంచినీటి కుళాయి, రైతులకు సంవత్సరానికి 20000 ఇలాంటి ఎన్నో ప్రజలకు సంక్షేమ పథకాలను ఇస్తూ అభివృద్ధి బాట వేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీపీతొ ప్పెల శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షులు గండికోటరామసుబ్బయ్య, మెట్టుపల్లి సుదర్శన్, చంద్రపల్లి ఆచారి,గుడిపాడువెంకటరెడ్డి, మాధవరం స్వామి, పెద్ద పాయి సుధాకర్ రెడ్డి, తొప్పెల శివ,మధుసేకర్, బొంచెర్వు పల్లి కాంతారావు, కిష్టయ్య, నల్లమేకలపల్లి రాజశేఖర్, బీజేపీ నాయకులు కె.సి.మద్దిలేటి, దామోదర్ నాయుడు,రాచర్ల రజిని,పోదొడ్డి పుల్లారెడ్డి, కదిరిప్ప, నారాయణ, మాందొడ్డి లక్ష్మన్న బోయవండ్లపల్లి కంబయ్య,కంభగిరిస్వామి, నాగేశ్వరావు, బాలి శ్రీరాములు, రంగస్వామి, రచవాండ్లపల్లి కె. ప్రసాదరెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, జక్కాసానికుంట్ల ఆది రెడ్డి, జయరాముడు,మహేష్ యాదవ్, పెద్దపూజర్ల జింకల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బోయవాండ్లపల్లిలో టీడీపీ రూపొందించిన కరపత్రాన్ని మహిళకు అందజేస్తున్న కోట్ల

# నాలుగోసారి ఆదోనిలో జెండా ఎగరేస్తా

- డాక్టర్ పార్థసారథి అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితిలేదు
- ఆరేకల్లు గ్రామం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన నాపై ఆదోని నియోజకవర్గం ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, వారిని ప్రేమగా పలకరిస్తానని ఇక్కడి ప్రజల నమ్మకం. అయితే వీరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాను నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఆదోనిలో జెండా ఎగరేస్తాం అని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదోని మండల పరిధిలోని ఆరేకల్లు గ్రామంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తో కలిసి ఆయనపర్యటించారు.వీరికి గ్రామంలోని ప్రజలు, మహిళల నుంచి ఘనస్వాగతం లభించింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడో చిత్తూరు నుంచి వలస వచ్చి ఆదోనిలో పోటీ చేస్తానంటే ఇక్కడివారు ఎవ్వరూ ఒప్పుకునే పరిస్థితి లేదని ఆదోని ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథిపై ఆయన పరోక్ష విమర్శలు చేశారు. నువ్వు చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో నువ్వు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి స్పందన కరువైందని పేర్కొన్నారు. ఏదో.. నువ్వు యాభై, అరవైమందిని వెంటేసుకుని తిరుగుతూ గ్రామాల్లో మీటింగులు పెడుతున్నావు. కానీ ప్రజలెవ్వరూ నీ మీటింగులకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. నేను ఇక్కడే రాజకీయాలు చేస్తాను. ఇక్కడ నేను లోకల్ అంటూ జనం ఈలలు, కేరింతల మధ్య సాయిప్రసాద్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల కోసం, పేదల కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని అన్ని విధాల ఆదుకున్నారని గుర్తు చేశారు. అలాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి, ఎమ్మెల్యేగా ఆదోనికి నేను ఎంతో అవసరమని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలను ఎవ్వరూ నమ్మవద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. మీ అమూల్యమైన ఓటును వైసిపి ఫ్యాను గుర్తుకు వేసి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

## కార్మికులకు స్థానిక తాపీ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.. భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :**

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక తాపీ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాజీమంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తరపున మంజూరయ్యే ఎటువంటి పనులకైనా స్థానికులను భాగస్వామ్యం చేస్తామన్నారు. కార్మిక శాఖ కార్యాలయాన్ని ఆళ్లగడ్డలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని రంగాల వారికి ఉచిత బీమా సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. పట్టణంలోని పలు రంగాలలో పనిచేసే కార్మిక సోదరులతో తాను మాట్లాడానని వారి సమస్యలను తెలుసుకున్నాం అన్నారు. కార్పెంటర్ రంగంలో ఉన్న కార్మికుల సోదరులకు వారితో అటవీశాఖ వారితో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో గేట్ల వసూళ్ల సమస్య కూడా తన దృష్టికి వచ్చిందని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కౌన్సిల్ తో మాట్లాడి గేట్ల వసూలు సమస్య లేకుండా చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఒకవేళ గేట్ల వసూలుకు సంబంధించి కట్టాల్సి వస్తే



సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

ఆ నిర్ణీత రుసుమును తానే సొంతంగా కడతానన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని రానున్న రోజుల్లో పోలీస్ అధికారులతో మాట్లాడి ఆ సమస్య లేకుండా చూస్తామన్నారు. డబ్బులు ఉన్నా కూడా ఐపీలు పెట్టి డబ్బులు ఎగరగొడుతున్నారని అలాంటి వారిని ఉపేక్షించమని చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కరోనా కాలం నుండి నియోజకవర్గంలో కార్మిక రంగంలో ఉన్న వారందరికీ సమస్యలు మొదలయ్యాయని ఇసుక కొరతతో పనులు ఆగిపోయాయని ప్రభుత్వం నిర్మించిన ఇండ్లలో కూడా స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో వారి జీవన ఉపాధికి ఇబ్బందిగా మారిందన్నారు. స్థానిక శాసన సభ్యులు వారి సమస్యలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లతో తాను సమావేశం నిర్వహించానని వారు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను తాను తెలుసుకున్నానని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తమ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే పట్టణంలోని ఆర్యవైశ్య సోదరులతో కలిసి కూర్చొని వారి సమస్యలు తెలుసుకున్నానని వ్యాపార రంగంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని రంగాలలో ఉన్న కార్మిక సోదరులకు పెద్దపీట వేస్తామని ప్రభుత్వం తరపున చేపట్టే పనుల్లో భాగస్వామ్యం కల్పిస్తామని భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి ప్రభుత్వం కల్పించే జీవిత బీమా తదితర ప్రభుత్వ సదుపాయాలు వారికి అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని భూమా అఖిలప్రియ అన్నారు.

సూర్య



# ఆలూరులో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

## జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, వీరభద్రగౌడ్,వైకుంఠం జ్యోతిలు స్థల పరిశీలన


చంద్రబాబు పర్యటనకు స్థల ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ జిల్లా నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కర్నూల్ జిల్లాలోని ఆలూరు నియోజకవర్గంలో పర్యటించనుండడంతో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎన్నికల పరిశీలకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనాక్షి నాయుడు,ఆలూరు అభ్యర్థి వీరభద్ర గౌడ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్,జ్యోతిలతో పాటు మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడులు హెలిపాడ్ స్థలాన్ని అలాగే చంద్రబాబు చేపట్టే సంసిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లకు స్థల పరిశీలనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు పర్యటన విజయవంతం చేయాలని చంద్రబాబు మొదటిసారిగా ఎన్నికల పర్యటనకు వస్తుండడంతో సభను రోడ్ షోలా చేపట్టాలా లేక బహిరంగ ఏర్పాటు చేయాలా అనేది వారి భద్రతా సిబ్బంది సూచిస్తారని జిల్లా నలుమూలల నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,టీడీపీ బిసి సెల్ నాయకులు రాం నాథ్ యాదవ్,పటేల్,యాదవ్,బజారప్ప,హనుమప్ప,జలందర్,నరసింహులు పాల్గొన్నారు.

# 15 లీటర్ల నాటుసారా పట్టివేత – మహిళ అరెస్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని బంగారుపేటలో నివాసమంటూ నాటుసారా అమ్ముతున్న ఓ మహిళను అరెస్టు చేసినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు. బుధవారం బంగారుపేటకు చెందిన షికారీ సునిత కేసీ కెనాల్ వద్ద నాటుసారా విక్రయిస్తుందన్న సమాచారం పోలీసులు దాడులు చేసి ఆమె వద్ద నుంచి 15లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని ఆమెను అరెస్టు చేశారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం


సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం ఆర్టీసీ బస్టాండు సమీపంలోని బైటిపేటలో వెలిసిన శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామాంజనేయ శర్మ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణానికి గెలివి కుటుంబ సభ్యులు, ఎలుకూరి సుగుణ కుమార్ కుటుంబ సభ్యులు, రామకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు, సాయి కృష్ణ సప్లయర్స్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారని అన్నారు. సీతారాముల కళ్యాణంను శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రహల్లాద వరద, శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు విట్టల్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారి గ్రామోత్సవాన్ని పట్టణ పురవీధుల గుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ చెన్నా వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి చెందాలంటే

# సీఎం జగన్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే శ్రీదేవి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్‌ను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం పత్తికొండ మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో గ్రామ సర్పంచు ప్రవీణ్‌రెడ్డి, గాంధీరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటికెళ్లి వైసీపీ మెనూఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందుతాయన్నారు. టీడీపీ నాయకుల కల్లిబొల్లి మాటలను నమ్మొద్దన్నారు. గ్రామంలో ఇంటింటికెళ్లి ప్రచారం నిర్వహిస్తూ, ఎంపి, ఎమ్మెల్యేకు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, మాజీ సర్పంచు సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, పెద్దహూల్తి సర్పంచు నాగరాజు. చక్రాళ్ల సర్పంచు శ్రీరాములు, చిన్నహూల్తి సర్పంచు కేశవరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పా ముఖ్య అనుచరులు టీడీపీలో చేరిక


టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 35వ వార్డుకు చెందిన శిల్పా ముఖ్య అనుచరులు మాబాషా, హుస్సేన్ బాషా, కరీం, గౌసేలు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్ష్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు నచ్చక, శిల్పా కుటుంబ పాలనలో ఎలాంటి అభివృద్ధి చెందలేదని వైసీపీ నాయ కులు, కార్యకర్తలు టీడీపీలోకి వస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతి వర్గానికి మేలు కలిగేలా మేనిఫెస్టోను రూపొందించడంతో ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున వైసీపీ నుంచి టీడీపీ లోకి వస్తున్నారని అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం ఊట ధ్వంసం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణ ప్రాంతమైన గాలేరు ప్రాంతంలో రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ భూపాలుడు తమ సిబ్బందితో కలిసి 1700 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి నాగార్జున అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 15 లీటర్ల నాటుసారను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలిలోని రాముల దేవాలయంలో బుధవారం సీతారాముల కళ్యాణం, రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ, టీడీపీ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌లు హాజరై స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెలేయ తమ్మారెడ్డి ఇంటి నుంచి కలశంతో ఎమ్మెల్యే శ్రీదేవమ్మతో తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు ఆలయంకు వచ్చి కలశం స్వాముల వారికి సమర్పించి మొదటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద నుంచి తలంబ్రాల బియ్యంతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్‌తో తుగ్గలి నాగేంద్ర కుటుంబ సభ్యులు ఆలయానికి వచ్చి సీతారాముల వారికి కళ్యాణోత్సవం నిర్వహించారు. వీఆర్వో కృష్ణారెడ్డి నుంచి కుంభోత్సవం తీసుకవచ్చి రథానికి పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ హరిజన చిన్నపొగుల రవిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శాలివాహన ఫెడరేషన్‌మాజీ రాష్ట్ర చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, కుటుంబ సభ్యులు వరలక్ష్మి, శ్రీనివాసులు, వరప్రసాద్, విజయభాస్కర్ పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ


వేడుకలకు హాజరైన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్

# పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు

## – ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు


సమావేశంలో మాట్లాడుతున్న దాసరి చెన్నకేశవులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు విమర్శించారు. బుధవారం కర్నూలు పట్టణంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకేశవులు ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ముఖ్య నాయకుల సమావేశంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి 3, 4,5 తరగతులను హైస్కూల్‌లో కలిపి పిల్లల్ని బడులకు దూరం చేశారన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోట ప్రవేశెట్టి రిజేర్వషన్లకు తూట్లు పొడిచారని విమర్శించారు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సగం సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పీజీ కోర్సులలో ఫీజు రీయంబర్స్‌మెంట్ తీసేసి విద్యార్థులను గంజాయి అమ్ముకునేలా తయారు చేశారన్నారు. మద్యపానం చేసేది అని చెప్పి మధ్యాహ్నం ఏరులై పారిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్‌చార్జి బాలముని, కో–ఆర్డినేటర్ పగిడిపల్లి రాజారావు, ఎల్.రామలింగం, పి.నాగరాజు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయి

## – టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి:** జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, రాష్ట్రంలో జరిగిన హత్యలన్నీ సర్కార్ హత్యలేనని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పెరపోగు చిన్నమారెన్న, పార్లమెంటు యువత ఉపాధ్యక్షుడు పెరపోగు రాజు విమర్శించారు. బుధవారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులపై ఏ మాత్రం గౌరవం ఉన్నా శిరోముండనం కేసులో 18నెలలు శిక్ష పడిన తోట త్రిమూర్తులును జగన్‌రెడ్డి వెంటనే పరిష్కరించాలన్నారు. టికెట్ ఇస్తే దళితుల మాన, ప్రాణాలకు రక్షణ ఉండదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంపై జగన్‌కు ఏ మాత్రం గౌరవం ఉన్నా త్రిమూర్తులను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో 185మంది దళితులపై హత్యలు, అత్యాచారాలు జరిగాయన్నారు. 18నెలలు శిక్షణ పడిన తోట త్రిమూర్తులును పార్టీలో కొనసాగిసేత శిరోముండనాన్ని జగన్ ప్రోత్సహిస్తున్నట్లు అవుతుందన్నారు. దళితులకు తీవ్ర అన్యాయం చేసిన జగన్‌కు తప్పకుండా వచ్చే ఎన్నికల్లో ఆ వర్గాలు బుద్ధి చెబుతాయన్నారు.


మాట్లాడుతున్న పెరపోగు చిన్నమారెన్న

# తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీవాసులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వేల్పనూరు బుడ్డ రాజశేఖర్‌రెడ్డి స్వగృహం నందు మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, తెలుగు బుడ్డన్న, లాయర్ రవి, అమీర్‌అలీఖాన్ తదితరుల ఆధ్వర్యంలో వేల్పుల రవి(శిల్పా కుటుంబ అభిమాని), విజయ్, దాసు, ఇషాక్, రంగస్వామి, ఓబులేసులతో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించి కండువా కప్పారు. అలాగే గుంతకందాల గ్రామానికి చెందిన పెద్ద తిరుపాలు ఆధ్వర్యంలో దేవదాసు, పుల్లయ్య, రమేష్, కిరణ్, చరణ్, స్వామిదాసు, సత్యరాజ్ తదితరులు వేల్పనూరు నందు బుడ్డా స్వగృహంలో ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే పట్టణంలోని మైనారిటీలు రజాక్, రసూల్ ఆధ్వర్యంలో షఫీ, షమీర్, మహబూబ్, అమీర్, నూర్‌అహ్మద్ తదితరులతో పాటు 20 కుటుంబాలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే పట్టణంలోని లక్ష్మీనగర్‌కు చెందిన శ్రీనివాసరెడ్డి, రాజాచారి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 40 కుటుంబాలూ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మండల అధ్యక్షులు శేషిరెడ్డి అబ్దుల్ రాజాక్, మండ్ల శంకర్‌రెడ్డి వీరికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఐదేండ్ల వైసీపీ పాలనలో దళితులకు మైనారిటీలకు రాష్ట్రంలో రక్షణ లేదని దళితులకు సంక్షేమ, అభివృద్ధికి దూరం చేసి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్న వైసీపీకి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామన్నారు. రైతుల పక్షపాతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోతోనే సాధ్యం అని విశ్వసించి చేరినట్లు వారు తెలిపారు.


టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

# యువనేత జగనన్నకు జేజేలు పలుకుతున్న యువత

### ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ కార్యకర్తలు...

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో యువనేత జగనన్న కు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఒకపక్క జేజేలు పలుకుతూ మరోపక్క ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. జగనన్న ప్రజలకు ఇల్లు లేనివారందరికి ఇల్లు నిర్మించి ఇచ్చారని సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్క ఇంటికి యాబై వేల నుండి 10 లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరిందని అన్నారు. నవ రత్నాలతో పాటు ఎన్నో పథకాలు ప్రతి గ్రామంలో సచివాలయాలు,ఆర్ బి కె సెంటర్లు ఏర్పాటు చేసి రైతులకు,ప్రజలకు ఇంటి వద్దకే అన్ని సౌకర్యాలు కల్పించారని భూ రిజిస్ట్రేషన్ కూడా గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేశారని అన్నారు. హైదరాబాద్, విజయవాడ లకు వెళ్లే పని లేకుండా కేవలం వాలంటీర్లు ద్వారా ఇంటికి పెన్షన్,బియ్యం ఉచితంగా అందించారని అన్నారు. జగనన్న చేపడుతున్న సంక్షేమ పథాకలకు ప్రజలకు ఆకర్షితులై వైసీపీలోకి వలసల జోరు అందుకుందని అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ ఇప్పటికే నామ రూపాలు లేకుండా పోయిందని వర్గ విభేదాలతో నాయకులు కుట్రలు చేసుకోవడం చెల్లిందని అన్నారు. చిన్నారులు సైతం జగనన్న మామయ్య మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బి.వై రామయ్య, కురువ సంఘం నాయకురాలు శశికళ కృష్ణ మోహన్, దివాకర్ నాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


ప్రచారంలో వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షి


వైసీపీలోకి చేరిన యువకులతో విరుపాక్షి

## తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యం..

**ఆలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడమే తమ లక్ష్యమని ఆలూరు టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున అన్నారు. బుధవారం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు పర్యటనలో భాగంగా వారు సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను కలిసి జిల్లా సమస్యలను, ఆలూరు నియోజకవర్గ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ అధికారం లోకి వచ్చాక కష్టపడ్డ నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని బాలకృష్ణ హామీ ఇచ్చినట్లు మల్లికార్జున తెలిపారు.


బాలయ్య బాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎల్లార్తి మల్లికార్జున,

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### హాజరైన పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరిత రెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు అర్బన్ పరిధి,41వ వార్డ్, రామాలయంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వ తమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీసీతారాముల కల్యాణ వేడుకల్లో పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరిత రెడ్డి హాజరై జానకి రాముల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డ్ ఇన్చార్జి నాగేశ్వర రావు,క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి,37వ వార్డ్ ఇన్చార్జి కృష్ణవేణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పుసులూరులో గడ్డివాము దగ్ధం

### రైతును పరామర్శించిన గౌరువెంకటరెడ్డి

**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం పుసులూరు గ్రామానికి చెందిన రైతు శివా రెడ్డికి సంభందించిన గడ్డివాము దగ్ధం అవడంతో విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లి సందర్శించి రైతును పరామర్శించిన టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ శ్రీ గౌరు వెంకట రెడ్డి ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,షఫీ,షరీఫ్,తిమ్మారెడ్డి,కృష్ణ,రంగారెడ్డి,సుందరం,దొడ్డిపాడు మహబూబ్ బాషా, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు


స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పత్తికొండ పట్టణంలో వాల్మీకి దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రామాంజనేయ విగ్రహాలకు ప్రత్యేక పూజలు అర్చకులు వేదమంత్రోశ్చరణ మధ్య నిర్వహించారు. వాల్మీకి దేవాలయ ఛైర్మన్ కృష్ణ, వైస్ ఛైర్మన్ ఆస్పరి రామచంద్ర ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణంకు మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, వాల్మీకి సంఘం జాతీయ నాయకులు ఆవుల మైరాముడు, వాల్మీకి సంఘాల నాయకులు శివ శంకర్ నాయుడు, ఆస్పరి సాయిబాబా, ఆస్పరి నరేంద్ర, వెంకటేశ్వర్లు, రంగన్న, శంకర్, చంగల్ రాయుడు, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని నవరత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదని టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 34వ వార్డులో టీడీపీ ఇన్‌చార్జ్ అహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫిరోజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నంద్యాల నియోజకవర్గంలోని ప్రతి వార్డు, గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. తక్షణమే త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. టీడీపీ పాలనలో పట్టణాలతో పాటు గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాయని వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందన్నారు. రాష్ట్రం బాగుం డాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మెన్ డా.బాబన్, కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి, నాగరత్నమ్మ, జనసేన నాయకులు రవి, గబ్బర్‌సింగ్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

# వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం

### ★ కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని సుళవాయి గ్రామంలో బుధవారం సాయంత్రం ఆంజనేయస్వామి రథోత్సవ కార్యాక్రమాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామికి భక్తులు విశేషంగా పూజలు నిర్వించి మొక్కుబడులు తీర్చుకున్నారు. సాయంత్రం భక్తజనుల మధ్య రథోత్సవాన్ని నిర్వహించారు. ఆదేవిధంగా స్థానిక శ్రీరామ నగర్ క్యాంఫ్,హోన్నూర్ క్యాంఫ్‌లో సీతారామలకు కల్యాణోత్సవ కార్యాక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు. సీతా రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్లకు భక్తులు పూజలు చేశారు. జై శ్రీరామ్ అంటు నినాదాలు చేస్తు భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది.


సుళవాయిలో ఆంజనేయస్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు


శ్రీరామ్‌నగర్ క్యాంఫ్‌లో స్వామి వార్లకు విశేషంగా పూజలు చేసిన దృశ్యం

### శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో

# ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవాలు

### గ్రామపెద్దలు మధుసూదన్‌రెడ్డి లక్ష విరాళం

### ప్రసాదం, అన్నదానం వితరణ

**కల్లూరు మేజర్ న్యూస్ :** కర్నూలు అర్బన్ పరిధిలని కల్లూరు మండలం,ముజఫర్ నగర్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్డె ఆంజనేయులు,కమిటీ బృందం ఆధ్వర్యంలో దాతల సహకారంతో బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు హరి,గుడారం గణేష్, గుడారం చరణ్ లు ప్రత్యేక పూజలు జరిపించారు. కళ్యాణ ఉత్సవంలో గ్రామస్తులు మధుసూదన్ రెడ్డి, ఎం.రామచంద్రయ్య,పి.కిరణ్ కుమార్,ఎం.మాధవ స్వామిలు హాజరయ్యారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 1992లో నిర్మాణం చేపట్టిన ఆలయం దినదినాభివృద్ధి చెందడం ఆనందదాయకం అన్నారు. ఆలయ కమిటీ బృందం అహర్నిశలు కృషి చేస్తూ ఆలయం అభివృద్ధికి పాటుపడుతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో తన వంతు సహకారంగా ఆలయ నిర్మాణ పనులకు కోసం లక్ష విరాళం ప్రకటించారు. ఆలయం కమిటీ అధ్యక్షులు వడ్డె ఆంజనేయులు,సహాయ కార్యదర్శి దాసరి మోహన్ లు మాట్లాడుతూ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా గ్రామపెద్దలు మధుసూదన్ రెడ్డి లక్ష విరాళం,లక్ష్మణాచారి శ్రీ సీతారాముల పల్లకి విరాళం ప్రకటించడంతో వారికీ అభినందనలు తెలియచేశారు. ఆలయానికి ప్రతి కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. భవిష్యత్ లో ఆలయంలో జరిగే కార్యక్రమాలకు ప్రజలు,భక్తులు హాజరై విజయవంతం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వడ్డె చంద్ర,కోశాధికారి వి.విజయ్ కుమార్, కమిటీ సభ్యులు నరసింహులు, నాగిరెడ్డి,కృష్ణ,సబ్ కమిటీ సభ్యులు శేఖర్,గౌండ మల్లి,రమేష్,భజన భక్త బృందం,మహిళా సేవా బృందం సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.



సూర్య





### కనుల పండుగగా...

# రాములోరి కల్యాణం

**- వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు**
**- స్వామివారి కల్యాణం కనులారా వీక్షించిన భక్తులు..**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అడుగడుగో... నీలిమేఘశ్యాముడు, దశరథరాముడు కల్యాణమూర్తిగా, పెళ్లి పీటలపై కొలువుదీరాడు. అదిగో.. ఆపక్కనే సౌందర్యరాశి ఆదర్శ మూర్తి సీతమ్మ పెళ్లిపీటలపై ఒరిగి కూర్చోని ఉన్నారు. భక్తుల నామస్మరణంమధ్య ఆదర్శమూర్తుల కల్యాణోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు(శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం నన్నూరు, పూడిచెర్ల, హుసేనాపురం, కాల్వ, లొద్దిపల్లె,తదితర గ్రామలలో సీతరాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. పూడి చర్ల గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాములోరి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి పట్టు వస్త్రాలను ఆలయ అర్చకులు ఇంటినుండి మేళతాళాలతో దేవాలయానికి తీసుకోచ్చారు. స్వామి అమ్మవార్ల మూలమూర్తులతో పాటు ఉత్సవ మూర్తులను విశేష అభిషేకాలు నిర్వహించారు.. ఉత్సవ మూర్తులకు కల్యాణ వస్త్రాలను అలంక రించారు. అనంతరం వేదపండితులు జంధ్యాల మనోహరశర్మ, ఆద్వర్యంలో ఆర్చకుల బృందం రాములోరి కల్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. యజ్ఞోపవితధారణ, జీలకర్ర బెల్లం భక్తులకు పానకం పంపిణి చేశారు. మాంగళ్య ధారణ పూర్తిచేసిన పండితులు స్వామి అమ్మవార్లకు ముత్యాల తలంబ్రాల కార్యక్రమం వేడుకగా జరిపిం చారు. శ్రీ రామనవమియొక్క చరిత్రను పురోహితులు భక్తులకు వివరించారు. రాములోరి కల్యాణం తిలకించడానికి భక్తులు వేలాదిగా తరలివచ్చికనులారా వీక్షించి తన్మయం చెందారు. అనంతరం స్వామివారి ప్రసాదం, సాయంత్రం.బెల్లం పానకం పంచారు.

## నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 18వతేదీ నుంచి 25వతేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ బుధవారం తెలిపారు. నామినేషన్లను ఉదయం 11.00గంటల నుంచి మధ్యాహ్నం 3.00గంటల వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 18వతేదీ నుంచి 25వతేదీ వరకు నామినేషన్లు స్వీకరించిన తర్వాత 26న నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహరణ కార్యక్రమం ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు 100మీటర్ల దూరంలోపు వాహనాలను అనుమతిస్తామని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



గ్రామంలో పోలీసు కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ పెద్దయ్యనాయుడు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** వచ్చే నెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాతంగా జరిగేందుకు గ్రామాల ప్రజలు సహకారం అందించాలని ఎస్ఐ పెద్దయ్యనాయుడు కోరారు.బుధవారం మండల పరిధిలోని సుళవాయి, సమ్మతగేరి, మూగుమాన్‌గుంది, చిన్నహ్యట, బోమ్మగుండనహళ్లి గ్రామాలల్లో కేంద్ర బలగాలతో పోలీసు కవాతును నిర్వహించారు. ఆనంతరం ఆయా గ్రామాల ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో పోలీసులు పాల్గోన్నారు.

### పింఛన్ రాలేదని టీడీపీ అభ్యర్థి ముందు

# వాపోయిన వితంతు మహిళ

**నందికోట్కురు, మేజర్‌న్యూస్ :** టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య ముందు తన ఆవేదనను వ్యక్తం చేసిన సీఎస్ఐ పాలెంకు చెందిన వితంతు మహిళ. నా భర్త మరణించి సంవత్సరం గడుస్తున్నా ఆయన వృద్ధాప్య పింఛన్‌ను వితంతు పింఛన్‌గా తన పేరిట మార్చాలని అధికారుల చుట్టూ తిరిగిన ఇంత వరకు రాలేదని వాపోయింది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ మంజూరు చేయించే బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు. బుధవారం నందికోట్కూరు పట్టణంలో 23వ వార్డులో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన అని ఉదరగొట్టే జగన్‌మోహన్‌రెడ్డి అని అర్హతలు ఉన్న ఓ వితంతు మహిళకు సంవత్సరమైన పింఛన్ మంజూరు కాలేదు. ఇదేనా సంక్షేమ పాలన అంటే అని ఎద్దేవా చేశారు. దళితుల పిల్లలూ కార్పోరేట్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తుంటే అది సహించలేక బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ పథకాన్ని రద్దు చేసారని విమర్శించారు. రాష్ట్రమంతా సామాజిక సాధికార యాత్రలు నిర్వహించి నందికోట్కూరు నియోజక వర్గంలో ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. పదవులలో సామాజిక న్యాయం అని ప్రచారం చేసి సీఎం ఇక్కడ ఓ దళిత ఎమ్మెల్యేకు అడుగడగునా అవమానాలకు గురిచేసి టికెట్ నిరాకరించడమే సామాజిక న్యాయమా అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధి కొరకు కేటాయించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌నిధులు పక్కదారి మళ్ళించిన ఘనత మీకె దక్కుతుందన్నారు. దళితులకు ద్రోహం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి గద్దె దింపాలంటే మే 13వ తేది తారీఖున జరిగిఏ ఎన్నికలలో మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులూ మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వార్డు ఇంచార్జులు ముర్తుజావలి, జాకీర్‌హుస్సేన్, 23వ వార్డు నాయకులు అయ్యరాజు, జయన్న, ఎర్రన్న రవి,తదితరులు పాల్గొన్నారు.



సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య



మాట్లాడుతున్న ఇంతియాజ్

## ప్రతి కార్యకర్త కష్టపడాలి

### - కర్నూలు వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైసీపీని అధికారంలోకి తీసుకరావడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని కర్నూలు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. నగరంలోని 50వవార్డులో కార్పొరేటర్ ఎస్‌టి.షేక్‌అహ్మద్ అధ్యక్షతన కొట్టం శ్రీను, వారి బృందం సుమారు 300మంది మహిళా కార్యకర్తలతో బుధవారం టీడీపీని వీడి ఇంతియాజ్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ తాను జిల్లా కలెక్టర్‌గా పనిచేశానని, ప్రతి పేదవాడి కష్టాలు తనకు తెలుసన్నారు. జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. తనను కూడా అధిక మెజార్టీతో గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు అహర్నిశలు సేవచేస్తానన్నారు.

### టీడీపీ నుంచి వైసీపీలోకి

# భారీ చేరికలు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు, గొందిర్ల, రేమట, కర్నూలు పట్టణ 38వ వార్డు గీతాముఖర్జీకి చెందిన టీడీపీ నాయకులు బుధవారం వైసీపీలో చేరారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ సమక్షంలో కర్నూలు పార్లమెంటు టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్‌సాహెబ్, కర్నూలు పట్టణ టీడీపీ కన్వీనర్ శివశంకర్‌నాయుడు, గీతా కార్మికుల ఆర్గనైజింగ్ సెక్రటరీ యూనిట్ ఇన్‌చార్జి సురేంద్రగౌడ్, కొంతలపాడు బూత్ ఇన్‌చార్జి నారాయణ, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి శ్రీనివాసులు, రేటమ మాబాష, ఈ.తాండ్రపాడు మియ్యాషాఖాద్రీ, కర్నూలు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్‌లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ జగనన్న చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఆకర్షితులమై పార్టీలోకి చేరినట్లు తెలిపారు. కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్యలను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 40వార్డు కార్పొరేటర్ విక్రమ్‌సింహారెడ్డి, గొందిపర్ల శ్రీనివాసులు, బోయ వెంకటేష్ పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న దృశ్యం

చంద్రబాబు ప్రజాగళం పర్యటనను

# విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆలూరులో ఈ నెల 19న జరిగే చంద్రబాబు ప్రజాగళం పర్యటనను విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ కోరారు. బుధవారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడారు. 19వతేదీ మధ్యాహ్నం 2.40గంటలకు చంద్రబాబు ఆలూరు అగ్రహారం కొండ ఎదురుగా ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి 2.55గంటలకు అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ చేరుకొని మధ్యాహ్నం 3.00గంటల నుంచి 4.30గంటల వరకు బహిరంగ సభకు హాజరై మాట్లాడతారన్నారు. 4.40గంటలకు అక్కడి నుంచి బయలుదేరి హెలిప్యాడ్‌కు చేరుకుంటారన్నారు. కావునా పర్యటనకు తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## – లోకకళ్యాణం కాంక్షిస్తూ రాములోరి కళ్యాణం

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మిద్దూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండుగగా నిర్వహిస్తూ కళ్యాణోత్సవానికి లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి ఘనంగా పలు గ్రామాలలో కళ్యాణాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో అమ్మవారిశాల, శ్రీరామాంజనేయస్వామి ఆలయం, దేవనూరు, పీరుసాహెబ్‌పేట, సుంకేసుల తదితర గ్రామాలలో ముందస్తుగా మహాగణపతి పూజ, కంకణ పూజ, మాంగల్యపూజ, శ్రీ సీతాదేవికి మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాలు మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా, సాంప్రదాయంగా కళ్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారిశాలలో మిద్దూరు మండల టీడీపీ కన్వీనర్ కాశా రమేష్‌రెడ్డి, కాశా హరి, కృష్ణమోహన్‌శెట్టి, దొంతు కృష్ణమూర్తి, కటకం సత్యమయ్య తదితర వైశ్యులు శ్రీరాముని ఆలయంలో సోమలింగేశ్వర దంపతులు మరియు ప్రవీణ్ దంపతులు మోడల్ స్కూల్‌ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ దంపతులూ కల్యాణమహోత్సవం జరిపి ప్రత్యేక పూజలు చేశారు.



కళ్యాణం నిర్వహిస్తున్న గ్రామస్థులు

# నామినేషన్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

## – పట్టణ డీఎస్పీ విజయశేఖర్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నేటి నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కర్నూలు డీఎస్పీ కె.విజయశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కర్నూలు నగరంలోని కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం కేంద్రాల వద్ద నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో పాటు రాజకీయ నాయకులు పాల్గొంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా కేంద్రాల వద్ద నుండి వంద మీటర్ల పరిధివరకు ఎక్కడ ఏమీ జరిగినా కమాండ్ కంట్రోల్ రూమ్ కు తెలిసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో

# శ్రీరామ నవమి వేడుకలు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకుల వేదమంత్రోశ్ఛరణ మధ్య ఆంజనేయస్వామికి సుప్రభాత సేవ, విశేష పంచామృతాభిషేకం నిర్వహించి మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి శ్రీవైష్ణవ సంప్రదాయ పంచాక్షర ఆగమం ప్రకారం అభిజిత్ లగ్నంలో మంగళధారణ చేశారు. అనంతరం మంగళవాయిద్యాలు, భాజభజంత్రీల నడుమ సీతారాముల విగ్రహాలను పల్లకీలో అధీష్టించి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణయ్య, భీమాచార్యులు, భాస్కరాచార్యులు, సూర్య నారాయణాచార్యులు, మధుసూదనాచార్యులు, శ్రీనివాస చార్యులు, సత్యన్న, వెంకటేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

# వైసీపీకి షాక్

## – టీడీపీలో చేరిన సుదర్శనం

## – పార్టీ విధి విధానాలు నచ్చక పార్టీ మార్పు



టీడీపీలో చేరిన సుదర్శనం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. శిల్పా కుటుంబానికి అత్యంత ఆప్తుడైన బిందెల సుదర్శనం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మాజీ మంత్రి ఫరూక్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ విధి విధానాలతోపాటు నంద్యాల అధిష్టానం నచ్చక పార్టీ మారినట్లు సుదర్శనం తెలిపారు. రాష్ట్ర బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2005 నుంచి 2013 వరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పని చేసిన ఆయన 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2019లో కొంతకాలం వైఎస్సార్‌సీపీ నంద్యాల ఇన్‌చార్జిగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వాసవీ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్నారు. సుదర్శనం మాట్లాడుతూ పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతోపాటు ఫరూక్‌తో సాన్నిహిత్యంతోనే పార్టీలో చేరినట్లు తెలిపారు. ఫరూక్ మాట్లాడుతూ సుదర్శన్‌కు పార్టీలో తగిన గుర్తింపు ఇస్తానని తెలిపారు.

# నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లపై ఎస్పీ ఆరా

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో నామినేషన్ల పర్వానికి సిద్దంగా ఉండాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య నియోజక వర్గ సిఐలతో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లపై సమీక్షించారు. నామినేషన్ల కార్యక్రమంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి 100మీటర్ల లోపు భారీ కేడ్లను ఏర్పాటు చేయాలని. తహశీల్దార్ కార్యాలయం చుట్టు ప్రక్కల ఎవరు రాకుండా భారీ కేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్లు వేసేటప్పుడు ఘర్షణలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్లను స్వీకరించేటప్పుడు ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఎస్పీ వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీ, మంత్రాలయం సిఐ ఎరిషా వలి, కోసిగి సిఐ, మంత్రాలయం ఎస్.ఐ గోపినాథ్, మాధవరం ఎస్.ఐ కృష్ణమూర్తి, సెబ్‌సిఐ శ్రీనివాసులు, ఎస్.ఐ వేణుగోపాల్‌రాజు, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ

# తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి

## – గిత్తా జయసూర్య

### – సైకో పాలన అంతమొందించాలి
### – మాండ్ర లింగారెడ్డి
### – కడుమూరులో జయహో బీసీ

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మిద్దూరు మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం బుధవారం జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు కాశా రమేష్‌రెడ్డి మరియు క్లస్టర్ ఇంచార్జిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గిత్తా జయసూర్య, టీడీపీ సీనియర్ నాయకుడు మాండ్ర లింగారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్ అమలు చేస్తారని పెన్షన్‌ను 4000 కు పెంచుతూ ఇంటి దగ్గరికే అమలు చేస్తామని జగన్ పాలనలో 300 మందికి పైగా బీసీలపై అక్రమ కేసులు పెట్టారని, 90 మంది హత్యకు గావించబడ్డారని వైసీపీ పాలనలో బీసీలపై దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బీసీ చట్టం ద్వారా ఐదేండ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని వైసీపీ పాలనలో బీసీ సబ్ ప్లాన్ నిధులు 70,000ల కొట్లు పక్కదారి పట్టాయని అన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు సబ్ ప్లాన్ నిధులూ వినియోగం అయ్యేలా బీసీలు రాజ్యాంగ పదవిని కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా ముస్లీంలకు రంజాన్ తోఫా, కల్యాణ లక్ష్మి, షాధిఖానాలు నిర్మిస్తామన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్ కల్పిస్తామని హామి ఇచ్చారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దుర్మార్గ పాలన అయిన వైసీపీని గద్దె దించి తెదేపాకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని మాండ్ర పిలుపునిచ్చారు. అనంతరం ఒక ఓటు గిత్తా జయసూర్యకు, నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరమ్మకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కడుమూరు సుధాకర్‌రెడ్డి, బీసీ నాయకులు నాగేంద్ర, జనసేన పార్టీ నాయకులూ రవికుమార్, బీజేపీ నాయకులు, పుల్లన్న, గోకారి, కడుమూరి ఇద్రూస్, వెంకట్‌రెడ్డి, సర్వోత్తమరెడ్డి, శివరామరెడ్డి, సుధాకర్, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

## శ్రీరాముని బాటలో నడవాలి : ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు



ప్రజలకు పానకాన్ని పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :**
త్రేతా యుగంలో శ్రీరాముడు ధర్మం కోసం, న్యాయం కోసం అబద్ధం ఆడకుండా కట్టుపడిన వ్యక్తి పరిపాలనలో ధర్మానికి పెద్ద పీఠ వేసిన యుగపురుషుడని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాలూరు చంద్రశేఖర్ శెట్టి పేర్కొన్నారు. బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రం వద్ద శ్రీ రాముని చిత్రపటాన్ని ఉంచి కుంకుమార్చన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. చలివేంద్రం వద్ద దాహార్తిని తీర్చుకోవడానికి వచ్చిన ప్రజలకు శ్రీరామున్ని పానకాన్ని పంపిణీ చేసి శ్రీరామనవమిని ప్రజలకు గుర్తు చేశారు. రాముని బాటలో ప్రజలందరూ నడుచుకోవాలని, శ్రీరామ నామస్మరణ పఠించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. చలివేంద్రానికి విచ్చేసిన ప్రజలకు శ్రీరాముని చరిత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సుధాకరయ్య, మణి, రఘు, శేఖర్, పవన్ కుమార్, మణికంఠ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గడిగరేవులలో ఘనంగ శ్రీరామనవమి వేడుకలు



సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**గడివేముల, మేజర్‌న్యూస్ :**
నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోని గడిగరేవుల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం కన్నుల విందుతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ కృష్ణమూర్తి ధర్మకర్త చింతల గోవిందరాజులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం రాముడు మానవాళికి కుటుంబంలోని బంధాలు, బంధుత్వాలు, ఆప్యాయత, అనురాగాలుతో మెలగాలని నిర్దేశించడం జరిగింది. శ్రీరామచంద్రుడు భక్తుల కొరకు ఆరాటపడే కథలు విశిష్టత తెలియజేశారు. అనంతరం భక్తులకు భోజన ఏర్పాట్లు, సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆలయ ఛైర్మెన్ కృష్ణమూర్తి, ధర్మకర్త చింతల గోవిందరాజులు గ్రామ సర్పంచ్ బి.యస్. రాంమోహన్‌రెడ్డి, గ్రామ పెద్దలు ఏరాసు వెంకటరమణరెడ్డి, ఐసాని వెంకటరెడ్డి, గ్రామ ప్రజలు, అభయసేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

**దేవనకొండ మేజర్ న్యూప్**
శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా మండల ఫరిదిలోని గుండ్లకొండ గ్రామం నందు నిర్వహించిన అంతర్ హోమ్ టీమ్స్‌లో గెలుపొందిన విజేతలకు బుదవారం ఆయా దాతలు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి విజేత గోనెండ్లకు పత్తికొండ టివి9 మధుసూధన్ గౌడ్ 20వేలు అందజేశారు.రెండవ విజేతగా గుండ్లకొండ,మూడవ విజేతగా నునుసురాళ్ల,నాల్గవ బహుమతిగా పి.కోటకొండ నిలిచాయి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మొత్తం 36 జట్లు పాల్గొనగా ఇందులో నాలుగు జట్లు విజేతలుగా నిలవడం జరిగిందన్నారు.క్రీడా పోటీలు సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటణలు జరుగకుండా సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



బహుమతి అందజేస్తున్న మధు సూదన గౌడ్

# వైసీపీలో చేరిన కడమలకాల్వ టీడీపీ నాయకులు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**
మండలంలోని కడమలకాల్వ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బుధవారం నాడు వైసీపీ పార్టిలో చేరారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల రమణ, జేసీఎస్‌కన్వీనర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో శిల్పా భువనేశ్వరి సమక్షంలో వైసీపీ పార్టిలో చేరారు. పార్టిలో చేరిన కడమలకాల్వ టీడీపీ నాయకులు భాస్కర్, వెంకటస్వామి, శాంతిరాజ్, లింగారెడ్డిలతో పాటు మరో 30 కుటుంబాలకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం శిల్పా భువనేశ్వరిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటవుతుందని అలాగే నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో శిల్పా చక్రపాణిరెడ్డి మళ్లి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గెలుపుకు ప్రతి ఒక్కరూ శక్తి వంచనా లేకుండా కృషి చేయాలని వైసీపీ ప్రభుత్వం వలన లబ్ది



వైసీపీలో చేరిన కడమల కాల్వ టీడీపీ నాయకులు

పొందిన ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రాగాల బాబులు పాల్గొన్నారు.

# శిల్పా నామినేషన్‌ను విజయవంతం చేయండి

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**
నేడు ఆత్మకూరు పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి వేస్తున్న నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి కోరారు. బుధవారం ఏ.కోడూరు గ్రామంలో



మాట్లాడుతున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి

విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి నామినేషన్ వేస్తున్నారని మండలంలోని వైసీపీ

**– పార్టి శ్రేణులను కోరిన ఎంపిపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి**

నాయకులు, కార్యకర్తలు జగన్ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. నేడు ఉదయం 10 గంటలకు ఆత్మకూరు పట్టణంలో నామినేషన ప్రక్రియ జరుగుతుందని వారు తెలిపారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలనను మళ్లీ గెలిపించుకోవాలని ప్రజల అభివృద్ధి, సంక్షేమం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. పార్టీలకతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిందని మళ్లీ వైసీపీప్రభుత్వానికే పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. అలాగే నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని వారు కోరారు.

# అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**దేవనకొండ మేజర్ న్యూస్**
రానున్న ఎన్నికలలో వైకాపా అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ఎంపి అబ్యర్థి బివై రామయ్య అన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా బుదవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు సురేంద్ర రెడ్డి,శశికళతో కలిసి వారు ప్రచారం చేపట్టారు.
గడప గడపకు తురుగుతూ వైకాపా చేసిన మరియు రానున్న ఎన్నికలలో గెలిస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 యేళ్లుగా కాంగ్రెస్,టిడిపి హయాంలో చేయని అబివృద్ధి కేవలం ఐదు సంవత్సరాలలోనే చేసి చూపిన ఘనత మన వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు.కాబట్టి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం వైకాపాతోనే అవుతుందన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చెబుతున్న మోసపూరిత మాటలు నమ్మి మోసపోకుండా అభివృద్ధి చేసే వైకాపాకు ఓటేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు నాయుడు,జడ్పీటిసి సభ్యులు కిట్టు,జెసియస్ మండల అధ్యక్షులు రాజారెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ప్రేమనాథ్ రెడ్డి,నిజాల్ రెడ్డి,నారాయణ రెడ్డి,దివాకర్ నాయుడు,వడ్డె ఉరుకుంద,టోపి యూసుఫ్,కో కన్వీనర్ కబీర్,పొట్లపాడు కేశన్న,వెలమకూరు ధనుంజయ,కూకటికొండ బద్రి,వెంకటాపురం శంకరయ్య, కుంకనూరు మల్లి రెడ్డి,తలారి రంగన్న,గిత్త పరమేశ్ తదితరులు



ప్రజలకు అభివాదం చేస్తున్న విరుపాక్షి

పాల్గొన్నారు.

**భహిరంగంగానే వర్గ విభేదాలుః**
బుదవారం దేవనకొండ నందు ఎమ్యేల్యే అభ్యర్థి విరుపాక్షి,ఎంపి అభ్యర్థి బివై రామయ్య,పరిశీలకులు సురేంధ్ర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో వైకాపాలోని వర్గ విభేదాలు భహిరంగంగానే భయట పడ్డాయి.కార్యక్రమానికి ముందు ప్రచార రథంపై ఆ నాయకుడు రాకూడదంటూ మరో నాయకుడు అడ్డు పడ్డారు.దీంతో బస్టాండ్ నందు పత్తికొండ కర్నూలు రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకోవడమే కాక అక్కడ ఉద్రిక్తత పరిస్తితులు నెలకొన్నాయి.అనంతరం నాయకులు, పోలీసులు జోక్యం చేసుకోవడంతో యధావిధిగా ప్రచారం చేపట్టారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నంద్యాల బొమ్మలసత్రంలోని డా.రామలింగారెడ్డి బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. గ్యాస్ గోడౌన్, గిడ్డంగులు, గ్రామీణ ప్రాంతాలు, కర్మాగారాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్, తదితర వాటిలో జరిగే విద్యుత్, అగ్ని ప్రమాదాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. వాటిని ఎలా నివారించాలో మాక్‌డ్రిల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి యోగేశ్వర్‌రెడ్డి, చైతన్య కుమార్‌రెడ్డి, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శివకుమార్, హుస్సేన్



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సాహెబ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 1వ వార్డులో వైసీపీ ఖాళీ

- చరిత్ర సృష్టించిన హరిజనవాడ ప్రజలు
- భారీగా టీడీపీలో చేరిక
- 5 సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరుగలేదు
- శిల్పా కంచు కోట బద్ధలు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల పట్టణంలోని 1వ వార్డు హరిజనవాడకు చెందిన ప్రజలు టీడీపీ కౌన్సిలర్ నాగార్జున ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో 500ల మంది వైసీపీ నాయకులు, ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 2004వ సంవత్సరం నుంచి శిల్పా కుటుంబానికి కంచు కోటగా ఉన్న 1వ వార్డులో 20 సంవత్సరాల కాలంలో, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజలంతా టీడీపీ పైన నమ్మకం పెట్టుకుని టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి చేస్తారని, ఆదరిస్తారని అనుకున్న ప్రజలను శిల్పా కుటుంబం విస్మరించడంతో టీడీపీలో చేరారని అన్నారు. 1వ వార్డులో రెక్కాడితే గానీ డొక్కాడని



టీడీపీలో చేరుతున్న హరిజనవాడ ప్రజలు



గజమాలతో ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజలు అనేక మంది జీవిస్తున్నారని అలాంటి వారికి ఈనాటికి సైతం సరైన జీవన ప్రమాణం మెరుగుపడలేదని అన్నారు. వారి పరిస్థితి ఇలా తయారు కావడానికి శిల్పా కుటుంబమే కారణమని అన్నారు. 2021లో తెలుగుదేశం పార్టీ నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలిచిన నాగార్జున ఆ ప్రాంతంలోని సమస్యలపై దృష్టి పెట్టి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలలో గట్టి పోరాటం చేశారని అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం పివి నగర్‌కు చెందిన మద్దికెర లోకేష్, హరిజనవాడకు చెందిన గద్వాల కృష్ణ, గద్వాల శ్రీనివాసులు, సాయిబాబా, ఆకుమల్ల ఈశ్వరయ్య, మద్దికెర శివశంకర్‌లు గజమాలతో ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు

- ఈవిఎం స్ట్రాంగ్ రూంలను జిల్లా ఎస్పీ తనిఖీ
- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి – జిల్లా ఎస్పీ



ఈవిఎం స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**ఆదోని, మేజర్ న్యూస్ :**
2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు. బుధవారం ఆదోని నియోజకవర్గంలో ఎన్నికల ఈవీఎంలు, స్ట్రాంగ్ రూంలు, నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. బందోబస్తు, భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. నామినేషన్ల సందర్భంగా ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు, నిఘా, పోలీస్ బలగాలతో భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియ సాజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఎస్పీ శివనారాయణ స్వామి, ట్రైనీ డిఎస్పీ ధీరజ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఆదోని పట్టణ సిఐలు నీరంజన్ రెడ్డి, నరసింహారాజు, తేజ మూర్తి, ఎస్.ఐలు వేణుగోపాల్ రాజ్, నరేంద్ర, శ్రీనివాసులు ఉన్నారు.

# ఆలయాల్లో రాజకీయ నేతల పూజలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:**
శ్రీరామనవమి సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు ప్రారంభించారు. సంజీవనగర్ రామాలయం, ఎస్‌బీఐ కాలనీలోని రామాలయంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ ప్రభుత్వంపై దేవుడు దయ ప్రజలందరి ఆశీస్సులు మాపై ఉండి ఆశీర్వదించాలని కోరారు. అలాగే పట్టనంలోని 1వ వార్డు సంగపేట రామాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు. ప్రజలరు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీరామనవమి పండుగ అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఏపీలో రావణ రాజ్యం పోయి రామరాజ్యం రావాలని కోరుకున్నారు. అనంతరం రామాలయం కమిటీ వారు ఫిరోజ్, కౌన్సిలర్ నాగార్జునను సన్మానించారు. పట్టణంలోని కోటవీధి 4వ వార్డు జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, గురులు జై శ్రీరామ్



సంగపేటలోని రామాలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న ఫిరోజ్

అంటూ డ్రమ్స్‌తో నినాదంతో ఉత్సవం చేశారు. దేశం శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని కోరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



కాలనీలోని రామాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా రవి



ఉత్సవాల్లో పాల్గొన్న జనసేన నాయకులు

# వైసీపీని వీడి టీడీపీలో చేరిన హుసేనాపురం వాసులు



పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
బనగానపల్లె మండల పరిధిలోని హుసేనాపురం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీజనార్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. షేక్ జాంఘీర్ బాషా, షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యలో గడ్డం జాఫర్ హుసేన్, గడ్డం నూర్ అహ్మద్, గడ్డం మహమ్మద్ రఫి, ముల్లా సలీం తదితరులకు మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం లభిస్తుందని ప్రతి ఒక్కరూ కష్టపడి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు.

# సంక్షేమంతో ప్రతి కుటుంబానికి జగనన్న చేరువయ్యారు

- జగనన్న దమ్ము ధైర్యం ప్రజలే..ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసి వారి మనసుల్లో నిలిచిపోయారని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. బుధవారం ఆయన తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి తో కలిసి మండలంలోని ఎస్ లింగం దిన్నె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే గంగుల నాని ,భూమా కిషోర్ రెడ్డిలకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇరువురు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రతి కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం లో జరిగిన మంచి గురించి వారు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తేనే మనందరికీ మంచి జరుగుతుందని మంచి చేసే ముఖ్యమంత్రిని మరొకసారి గెలిపించుకుందామని ఎంఎల్ఏ అన్నారు.భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసిపి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గంగుల నాని నిగెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల విజయ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి ,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి ,నాగేశ్వరరావు పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల నాని , భూమా కిషోర్ రెడ్డి

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**అవుకుమేజర్,న్యూస్ః**
శ్రీరామ నవమి సందర్భంగా అవుకు పట్టణంలోని కోటవీధి, రాజవీధి, బుడగ జంగాల కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఆయా వీధులలో నిర్మించిన శ్రీరామ ఆలయాల్లో వై.ఎస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు అవుకు మండలాద్యక్షులు చల్లా రాజశేఖర్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, వైకాపా ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర రెడ్డి, ముడియాల జయచంద్రా రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముల వారి ఆశిస్సులు పొందారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సూర్య

గురువారం | 18 ఏప్రిల్ 2024

# సొంత గ్రామమైన లద్దగిరికి రోడ్డు నిర్మించలేనివారా మా అభివృద్ధిపై ప్రశ్నించేది

**బేతంచెర్ల మేజర్ న్యూస్**

ఎంపీగా,కేంద్రమంత్రిగా పదవులు అనుభవించిన డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సొంత గ్రామం పుట్టి పెరిగిన లద్దగిరి గ్రామానికి రోడ్డు వేసుకోలేనివారు డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారా,మా అభివృద్ధి పై విమర్శించే స్థాయి వారికి లేదని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు.

బుధవారం పట్టణంలోని షిరిడి సాయిబాబా కళ్యాణమండపంలో మండల స్థాయి నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడిన కరువు ప్రాంతం రాయలసీమ ప్రాంతం అయితే అందులో డోన్ నియోజకవర్గం కరువు ప్రాంతమని అలాంటి నియోజకవర్గాన్ని 5 ఏళ్లలో కని విని ఎరగని రీతిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ప్రజల దీవెనలతో రాష్ట్రస్థాయిలో మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదని అన్నారు.ప్రస్తుత 2024 ఎన్నికల్లో అసెంబ్లీ సీటు గత్యంతరం లేకనే కోట్ల కుటుంబం డోన్ నియోజకవర్గంలో పోటీ చేస్తుందని అన్నారు. గడిచిన 15 ఏళ్ళలో డోన్ లో లేకుండా ప్రస్తుతం డోన్ పై ప్రేమ ఎందుకు పుట్టిందో ప్రజలకు చెప్పాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో డోన్ ను నంద్యాల పార్లమెంట్లో విలీనం చేసేటప్పుడు మీరు ఎంపీగా ఉండి ఎందుకు ఆపలేకపోయారో ప్రజలకు చెప్పాలని అన్నారు.ప్రచారంలో మా ప్రభుత్వం వేసిన రోడ్లపై కోట్ల కుటుంబం మొత్తం తిరుగుతూ అభివృద్ధిపై విమర్శలు చేయడం సబబు కాదని అన్నారు. కేంద్రరైల్వేశాఖ సహాయ మంత్రిగా పనిచేసిన కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కర్నూలులో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి భూమిపూజ చేసి నిర్మించలేనివారా అభివృద్ధిపై విమర్శించేదని అన్నారు.

**రాష్ట్ర స్థాయిలో డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశా**

2014,2019 ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో గెలిపిస్తే ఇచ్చిన హామీ మేరకు డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా



మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన

అభివృద్ధి చేశామని ప్రజలు గమనించాలని అన్నారు.గతంలో కోట్ల, కెఇ కుటుంబాలు డోన్ ను ఎంత మేరకు అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని అన్నారు. రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా గోరుకల్లు రిజర్వాయర్ నుండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి త్రాగునీటిని త్వరలోనే పంపిణీ చేస్తామని చెప్పారు. బేతంచెర్లలో గురుకుల పాఠశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, రూ. 650 కోట్లతో మినీ జాతీయ రహదారి నిర్మాణాలు కళ్ళకు కానపడలేదా, బేతంచెర్ల మండలం లో ఏ గ్రామం ఎక్కడ ఉందో తెలియని వారు కూడా విమర్శిస్తే ఎలా అన్నారు. అభివృద్ధిపై నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైన మేము చర్చకు సిద్ధం ,మీరు సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ప్రజల దీవెనలతో ముచ్చటగా మూడోసారి గెలిచి కోట్ల కుటుంబానికి రిటన్ గిఫ్ట్ ఇస్తానని, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని అన్నారు.

**2014 చంద్రబాబు హామీలు**
**2019 జగన్మోహన్ రెడ్డి హామీలు ప్రజలు గమనించాలి**

రాష్ట్ర విభజన తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మహాలక్ష్మి పతకం క్రింద పుట్టిన ప్రతి ఆడ శిశువుకు రూ 25 వేలు డిపాజిట్ చేస్తామని చెప్పి మహిళలను మోసం చేయలేదా,రైతుల రుణమాఫీ,డ్వాక్రా రుణమాఫీ,12 గ్యాస్ సిలిండర్ లు అందచేస్తామని హామిలిచ్చి ప్రజలను మోసం చేయలేదా అన్నారు.

**– ఆర్థిక మంత్రి బుగ్గన**
**– అసెంబ్లీ సీటు గత్యంతరం లేక డోన్‌లో పోటీ**
**– డోన్‌ను కర్నూల్ పార్లమెంట్ పరిధిలోకి తెస్తామని చెప్పడం అవివేకనికి నిదర్శనం**
**– కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రిగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నిర్మించలేనివారా**
**– మా అభివృద్ధిని ప్రశ్నించేది.**

2019 ఎన్నికల్లో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు భాగంగా 99 శాతం హామీలను నెరవేర్చారని అమ్మఒడి,విద్య దీవెన, వసతి దీవెన,ఆసరా పతకం,డ్వాక్రా రుణమాఫీ, పింఛన్లు పెంపు మొదలగు హామీలు నెరవేర్చారని అన్నారు.గత టిడిపి ప్రభుత్వ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హామీల అమలును ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలకు మేలు చేసి ఉంటేనే వైసిపి ప్రభుత్వానికి ఓటేయమని అడిగిన ఘనత వై ఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ మనుగడ అయిన కార్యకర్తలు, నాయకుల కృషి మారువలేదని వారి త్యాగం ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి , ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, వేర్ హౌస్ డైరెక్టర్ బాబు రెడ్డి , జెడ్పీటీసీ సభ్యులు శివలక్ష్మీ, మూర్తి జావలి, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ బి సీతారామ చంద్రుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ రుద్రవరం నారాయణ, గుని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న జగన్ – మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

దళిత ద్రోహులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయం ఇస్తున్నాడని అన్నారు. బుధవారంనాడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని 1,2వ వార్డులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని అన్నారు. మండాపేట నుంచి తోట త్రిమూర్తులు అనే వ్యక్తికి ఆశ్రయం ఇచ్చి ఆయనను హక్కున చేర్చుకున్నాడని అయితే న్యాయస్థానాలు సైతం ఆయనను దోషిగా తేల్చిందని తెలిపారు. 1996లో జరిగిన శిరోమండనం కేసులో విశాఖపట్నం కేసు వెలువరించిన కోర్టులో వైసీపీ నాయకులు తోట త్రిమూర్తులకు శిక్ష విధించిందని నా ఎస్సీలు, ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్ ఎనలేని ప్రేమ వలకబోస్తున్నాడని అన్నారు. నాడు దళితున్ని చంపిన అనంతబాబును పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ తెచ్చుకున్నాడన్నారు. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని రాష్ట్రంలో 6035 మంది దళితులపై దాడులు జరిగాయని దళితులపై దాడుల్లో రాష్ట్రం 7వ స్థానంలో ఉందని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చినా ఏడాదిలోపే 39మంది చిన్నారులు సహా మొత్తం 111 మంది ఎస్సీ మహిళలు వేధింపులకు గురయ్యారని ఆయన తెలిపారు. అలాగే బనగానపల్లె పట్టణంలో గొప్పగా ప్రారంభించిన 100పడకల ఆసుపత్రిలో కనీస వసతులు వైద్య పరికాలు లేవని రాత్రి వేళల్లో ప్రథమ చికిత్సకు కూడా దిక్కు లేని పరిస్థితి తీసుకొచ్చాడని స్థానిక ఎమ్మెలను విమర్శించారు. నంద్యాల, కర్నూలు వెళ్లకుండా బనగానపల్లెలోని వైద్య సదుపాయాలు అని గొప్పగా చెప్పి ప్రతిరోజు 40 నుండి 50మంది పేషెంట్లను బయటికి రెఫర్ చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం రెండూ సాధ్యమవుతాయని ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సూపర్ సిక్స్ పథకాలను తెలిపే కరపత్రాలను వారు పంపిణీ చేశారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

# వైభవంగా రాములోరి కళ్యాణం

**– ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు**

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

శ్రీరామ నవమి అనేది శ్రీరామచంద్రమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని హిందువులు అంతా జరుపుకునే పండుగలలో శ్రీరామ నవమి ఒకటి. చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి నుంచి నవమి వరకు హిందువులు అంతా రామనామాన్ని పారాయణం చేస్తారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాలను విద్యుత్ దీప కాంతులతో సుందరంగా అలంకరిస్తారు. శ్రీరామునితో పాటు సీతాదేవి, లక్ష్మణుడిని, ఆంజనేయ స్వామిని ఆరాదించడం జరుగుతుంది. శ్రీరామనామాన్ని జపిస్తే రాముడు జనులను రక్షిస్తాడనే ధృఢమైన విశ్వాసం భక్తులలో ఉంది. ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు. అందులో భాగంగానే బుధవారం బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా



పెద్దదేవలాపురంలో పాణకం, వడపప్పు పంచుతున్న దృశ్యం



కాకనూరులో రాముల వారి కళ్యాణం నిర్వహించిన దృశ్యం

నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వెలిసి ఉన్న శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి స్వామి వార్లుకు వైభవోపేతంగా అర్చక స్వాములు వేదమంత్రాలు పలుకుతూ శ్రీరామ చంద్ర మూర్తి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం పెద్దదేవలాపురం గ్రామంలో రాముల వారి దేవాలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పాణకం, వడ పప్పు పంచిపెట్టడం జరిగింది. మండల కేంద్ర మైన బండిఆత్మకూరులో రాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కాకనూరులోని శ్రీ శారదా పీఠంలో సీతారాముల కళ్యాణం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# కోలుకోలేక వివాహిత మృతి

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

మండలంలోని మంచాలకట్ట గ్రామానికి చెందిన షమినాబీ సంవత్సరం నుండి మూర్ఛ వ్యాధితో, కడుపు నొప్పితో బాధపడేదని ఈ నెల 12వ తేదిన షమీనాబీకి రాత్రి 10 గంటలకు మూర్ఛతో పాటు విపరీతమైన కడుపు నొప్పి రావడంతో భరించలేక జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని ఇంట్లో అందరూ ఉండగా పురుగుల మందు సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులు భర్త హుసేన్‌భాష, అత్త మహబూబ్‌బీలూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు జీజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మధ్యాహ్నం మృతి చెందిందని మృతురాలు తండ్రి బడే సాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బీటీ వెంకట సుబ్బయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నామినేషన్ల ముందు పార్టీలో చేరికలతో సైకిల్ జోరు

- దొర్నిపాడు మండలంలో టీడీపీలోకి భారీగా చేరికలు
- బుర్రారెడ్డిపల్లె సర్పంచ్ రాజ్యలక్ష్మి, వైస్ సర్పంచ్ బాల సుబ్బయ్యలు చేరిక
- మరో 200కుటుంబాలు భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక

**దొర్నిపాడుమేజర్,న్యూస్:**
సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టానికి ముందు సైకిల్ పార్టీలోకి వలసల జోరు కొనసాగిస్తుంది దొర్నిపాడు మండలంలోని బుర్రారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ సర్పంచ్ గుండ్రాజు రాజ్యలక్ష్మి, వైస్ సర్పంచ్ గుండ్రాజు బాల సుబ్బయ్యలతోపాటు వార్డు మెంబర్లు ఓబులమ్మ, రమణమ్మ, నాగలక్ష్మి, సుజాత, నరేంద్ర, ఏడు కొండలతో సహా మరో రెండు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. భూమా అఖిలప్రియ వారందరికీ పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ చేరికలతో బుర్రారెడ్డి గ్రామంలో వైసీపీ పార్టీ పూర్తిగా మనుగడ కోల్పోయింది. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గ ప్రజలు వైసీపీ పాలన ఎమ్మెల్యే అరాచకాలతో విసుగెత్తి పోయారని ప్రజలంతా టీడీపీ గెలుపును కోరుకుంటున్నారని ఆమె అన్నారు. వైసీపీకి ఇవే చివరి ఎన్నికలని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత తారాస్థాయికి చేరిందని అత్యధిక మెజార్టీతో టీడీపీ పార్టీ అధికారం చేపడుతుందని ఆమె తెలిపారు.

**టీడీపీలో చేరిన క్రిష్టిపాడు గ్రామ వైసీపీ నాయకులు**

క్రిష్టిపాడు గ్రామానికి చెందిన వైసీపీ ఎంపీటీసీ కట్టుబడి మహబూబ్ బాషతోపాటు మరో 70 ముస్లిం కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగింది. వారందరికీ భూమా అఖిలప్రియ పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెంకటస్వామి, శిరీషలు మరియు 100కుటుంబాలు గురువారం పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికలు పార్టీకి బలం


వైసీపీని వీడి టీడీపీలో చేరిన సర్పంచ్ రాజ్యలక్ష్మి, వైస్ సర్పంచ్ బాల సుబ్బయ్యలతో భూమా అఖిలప్రియ

చేకూర్చాయని దొర్నిపాడు మండలంలో పూర్తిగా వైసీపీ పార్టీ కనుమరుగైందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, బుర్రారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మి, వైస్ సర్పంచ్ బాల సుబ్బయ్య మరియు వార్డు మెంబర్లు ఓబులమ్మ, రమణమ్మ, నాగలక్ష్మి, సుజాత, నరేంద్ర, ఏడు కొండలు , టీడీపీ నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి, సిద్ధి సత్యనారాయణ, భూమా భార్గవరామనాయుడు, సిద్ధి సత్యనారాయణ, నాయుడు, లక్ష్మి రెడ్డి, దయానందరావు, అమరసాని రవి కుమార్, గ్రామ ప్రజలు, భూమా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్ని కూటమిలతో వచ్చినా నంద్యాలలో

# వైసీపీ జెండా ఎగరడం ఖాయం : నాగిని రవిసింగారెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న నాగిని రవిసింగారెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
ఎన్ని కూటమిలతో వచ్చినా రాష్ట్రంలో, జిల్లాలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని ప్రజలు వైసీపీ వైపే మొగ్గు చూపుతున్నారని కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల 31వ వార్డు ఇస్లాం పేటలో కౌన్సిలర్ సేగు అనురాధ, జిసిఎస్ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్ ఆధ్వర్యంలో నంద్యాల వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి సతీమణి కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాయని అన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పిల్లల నుంచి పెద్దల దాకా అందించారని అన్నారు.

నంద్యాల నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అనుకున్న దానికన్నా ఎక్కువగా సంక్షేమాభివృద్ధిని ప్రజలకు అందించారని అన్నారు. తమ ప్రభుత్వంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి సుంద రీకరణ చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు. టీడీపీ నాయకులు నంద్యాలను అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజల ఓట్లతో పదవులు అనుభవించి ప్రజలకు అందాల్సిన పథకాలను గాలికి వదిలేశారని అన్నారు. ఓట్లు ఉన్నప్పుడే రావడం, ఎన్నికల తరువాత ఇంట్లో కూర్చోవడం తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ భాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య గౌడు, పుల్లమ్మ, నాయకులు వెంగల్‌రెడ్డి, ప్రసాద్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన సీతారాముల కళ్యాణం

**బనగానపల్లెరూరల్,న్యూస్:**
బనగానపల్లె పట్టణం మరియు పరిసర గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా సందడి వాతావరణంలో నిర్వహించారు. నవమిని పురస్కరించుకొని రామాలయాల్లో కోదండరాముని కళ్యాణాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో స్వామి వారికి విశేష పూజలను నిర్వహించి లోక కళ్యాణార్థం సీతాదేవి, శ్రీరాముల కళ్యాణం వేద పండితుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆలయ జీర్ణోద్ధారణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామి వారికి పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కళ్యాణోత్సవంలో సీతమ్మ తరపున నూకల విజయ్ కుమార్, వారి సతీమణి నూకల వాసంతీ, శ్రీరాముడి తరపున సోమశేఖర్ వారి సతీమణి స్వర్ణలు పెళ్లిపీటలపై కూర్చొని కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో


సీతారాముల కళ్యాణం దృశ్యం

భక్తులు పాల్గొన్నారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు, కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### కమనీయం.. రమణీయం

# సీతారాముల కళ్యాణోత్సవం


పూజలందుకున్న సీతారామ, లక్ష్మణ స్వామివార్లు

**కౌతాళం, మేజర్‌న్యూస్:**
శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతారాముల కళ్యాణోత్సవం కమనీయం... రమణీయంగా జరిగింది. సీతారాములు ఒక్కటైన వేళ ప్రజలందరూ అంక్షితలు వేసి సీతారాములను దర్శించుకున్నారు. మండలకేంద్రమైన కౌతాళంలోని శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం విశ్వహిందూ పరిషత్ భజరంగదళ్, ఆర్ఎస్ఎస్, గ్రామ ప్రజలు, పెద్దలు, ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవస్థానానికి అనుబంధ ఆలయమైన ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుంచి సీతారామస్వామికి, ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. పూజలనంతరం సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమ నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజ, వృద్ధి అభ్యుదయాలను ఆకాంక్షిస్తూ పుణ్యాహవచనం, కంకణపూజ, యజ్ఞోపవీత పూజ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, మాంగల్యపూజ, సీతాదేవికి మాంగల్యధారణ, తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా సాంప్రదాయబద్ధగా కళ్యాణం నిర్వహించారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తాదులు తిలకించారు. అనంతరం దేవస్థాన నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.


సీతారాములకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పురోహితులు, భక్తులు


పాల్గొన్న భక్తులు

# గంగుల సారిక రెడ్డి ఇంటింటి ప్రచారం



పెద్ద భోద నం, చక్రవర్తుల పల్లి, ముత్యాల పడుతాండ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల సారికారెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలోనే చేపట్టిన సంక్షేమ పథకాలు తో గ్రామాలుమరింత అభివృద్ధి జరిగాయని గ్రామాలన్నీ ఇంకా సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అభివృద్ధి చెందుతాయి అన్నారు. సుడిగాళ్ళ ఎన్నికల ప్రచారం నిర్వహించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ని,నంద్యాల ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి ని గెలిపించాలని గంగుల సారికారెడ్డి, కోరారు.బుధవారంమండలంలోని పెద్ద భోదనం, చక్రవర్తుల పల్లి, ముత్యాలపాడు తండా గ్రామాలలో గ్రామ సర్పంచ్ ముడియం శివమ్మ, శంకరమ్మ, ముడియం చిన్ననాయుడు, శేషు రమేష్ , పవన్ కుమార్ గౌడ్ తో కలిసి గంగుల సారికారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గ ఎమ్మెల్యే,నంద్యాల ఎంపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కుమార్ రెడ్డి ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు , సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు గో డిగనూరు ఎంపిటిసి పత్తి నారాయణ వైఎస్ఆర్సిపి జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి న్యాయవాది సరిత జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి చాగలమరి ఉపసర్పంచ్ షేక్ మహమ్మద్ సోహెల్ వనిపెంట సంజీవరెడ్డి, వంగల నారపరెడ్డి ఎంపిటిసిలు నరసింహుడు, వరికుటి వెంకట్ రాముడు, ఎర్రన్న వరికుడి సుబ్బరాయుడు, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి సర్పంచ్ గోవిందయ్య లక్ష్మనాయక్, రెహమాన్, చాంద్ బాషా, లూకా ప్రసాద్, మాజీ సర్పంచ్ రమణారెడ్డి ,తిక్కన్న తదితరులు



చక్రవర్తులు ఎంతాండాలో ప్రచారం చేస్తున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికా రెడ్డి

పాల్గొన్నారు. ముత్యాలపాడు తండాలో సేవాలాల్ మారెమ్మ గుడిలో ఎమ్మెల్యే గంగుల నాని సతీమణి గంగుల సారిక రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.లంబాడి మహిళలు సాంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యే గంగుల నాని సతీమణి గంగుల సారిక రెడ్డికి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.

## కాంగ్రెస్‌తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి..ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకోవాలని నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు బుధవారం మండల పరిధిలోని కృష్ణానగర్ వేంపెంట గ్రామాలలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా పాములపాడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అగ్రవర్ణాల చేతిలో దళిత నాయకులు నలుగుతున్నారని ఇతర పార్టీలో ఎమ్మెల్యేలు గెలిచిన వారు అగ్రవర్ణల నాయకుల చేతిలో ఉండాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఎవరి హెూదా వారికి ఇస్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో వచ్చామన్నారు కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని ప్రస్తుతం ఉన్న పార్టీలు అభివృద్ధిలో చేయలేకపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదా ఆంధ్ర ప్రదేశ్‌కు ఇస్తుందని అదేవిధంగా విభజన హామీలు నెరవేరుతాయని అన్నారు రాష్ట్రం ఇప్పుడే వెనకబడిపోయిందని ప్రజలు గమనించాలని కోరారు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ స్లాబ్ ప్లాన్ ఉపాధి హామీ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ సామాజిక పెన్షన్లు అన్ని కాంగ్రెస్ పార్టీతోనే ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే పోలవరం వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి కోసం కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని దీనికి సిపిఎం పార్టీతో కలిసి పనిచేస్తామని అన్నారు ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ, చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు నాగ మధు, ముడియాల రమణారెడ్డి, మురహరి రాజన్న, షేక్షావలి, సిపిఎంనాయకులు స్వామన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

## జేబులు నింపుకోవడం తప్ప చేసిందేమీ లేదు

**-మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ప్రజాప్రతినిధులు జేబులు నింపుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ విమర్శించారు. బుధవారం చాగల మరిలోని కోట గడ్డ కాలనీలో ఇంటి ఇంటికి వెళ్లి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన చేస్తూ సైకిల్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి వేయించండి అంటూ ప్రచారం చేశారు. . ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ అధికారంలోకి రావాలని వైసిపి నాయకులు నానా తంటాలు పడుతున్నా రన్నారు.తిరిగి అధికారంలోకి వస్తే దోచుకోవడానికి, కబ్జాలు చేయడానికి, దౌర్జన్యాలు చేయడం కోసం నాయకులు తీవ్రంగా కష్టపడు తున్నారు. కూటమి అధికారంలోకి వస్తే మైనార్టీ రిజర్వేషన్లను తొలగిస్తారని అసత్యపు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మైనార్టీలకు దుల్హన్ పథకము మైనార్టీ రుణాలు రంజాన్ తోఫా హజ్ యాత్రకు రాయితీ తదితర సంక్షేమ పథకాలను మైనార్టీలకు అందజేశారన్నారు. . చంద్రబాబు వస్తే వాలంటీర్లను తీసివేస్తారని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్లకు చదువును బట్టి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష,టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమిషరీఫ్ , వార్డు సభ్యురాలు కాలేగల బీబీ, మద్దూరు మాబూలాల్, గఫార్, అమీర్, ఎన్ఎండి రఫీదిన్, అజీమ్ ,జెట్టి నాగరాజు, ఆలంసగారి మౌలాలి,హనీఫ్, గఫార్, జమాల్ వలి,కాలెగాల్లవల్లి, నూర్ భాషా, ఇర్షాద్, రియాజ్, టైలర్ ఖాదర్, మల్లా అబ్దుల్లా, మాబులాల్, అమీర్, ముల్లాఅజీమ్ కరిముల్లా, ముల్లా షాబులు, సల్ల నాగరాజు, జింక మజార్ వల్లి ,ఖజా రసూల్ ,అబ్దుల్లా, జిలేబి షరీఫ్, కసినేని ఓబులేష్, జోసెఫ్, రాజేష్, బషీర్ ,చోటు ,నాగూర్, తదితరులు పాల్గొన్నారు



కోటగడ్డ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీమంత్రి

# భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరిక

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :**

తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో బుధవారం పలువురు వైసీపీని వీడి టిడిపిలో చేరారు.ఉయ్యాలవాడ మండలం మాయలూరు గ్రామానికి చెందిన చెన్నూరు శంకర్ రెడ్డి, చెన్నూరు శివరామిరెడ్డి, చెన్నూరు రాంమోహన్ రెడ్డి, సోముల వెంకటేశ్వర రెడ్డి, సోముల వెంకటరామిరెడ్డి మరియు వారి అనుచర వర్గం 10 కుటుంబాలు భూమా విఖ్యాత్ సమక్షంలో వైస్సార్సీపీ నుండి టీడీపీ పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి, మాయలూరు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఉయ్యాలవాడ మండలం ఆర్.జంబులదిన్నె గ్రామంలో వంగళ లక్ష్మీనర్సింహారెడ్డి, వెంకటస్వామిమాజీ ఎంపీటీసీ ,గడ్డం సుధాకర్ రెడ్డి, అట్ల రాజారెడ్డి,ఆవుల కృష్ణరెడ్డి, సూరిటి పెద్ద కిష్టయ్య, పత్తూరి రాజు, పత్తూరి చిన్న రాముడు, గగ్గెర వెంకటస్వామి, వెంకట నగేష్, శివంజనేయులు మరియు వారి అనుచర వర్గం 40 కుటుంబాలు భూమా విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నుండి టీడీపీ పార్టీ లోకి చేరడం జరిగింది.



# APPSC Group -1 Prelims General Studies

# INDIAN ECONOMY

**77. భారతదేశంలోని బ్యాంకింగ్ యంత్రాంగానికి సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ని పెంచడం వలన క్రెడిట్ సృష్టి పెరుగుతుంది.
2. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్) కొత్త డిపాజిట్ బేస్‌కు మాత్రమే వర్తిస్తుంది. అయితే పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి (ఇంక్రిమెంటల్ క్యాష్ రిజర్వ్ రేషియో) (ఐసిఆర్ఆర్) ప్రత్యేకంగా కొత్త ఋణగ్రహీత ఋణ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది.
3. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎమ్‌సిఎల్ఆర్) గణనలో టేనార్ ప్రీమియం ఒక ముఖ్యమైన భాగం.
4. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎమ్ఎస్ఎఫ్) దీర్ఘ కాలిక పాలసీ రేటుగా ఉపయోగించబడుతుంది, సాధారణంగా బ్యాంక్ రేటు కంటే తక్కువగా ఉంటుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4 2. 3 మాత్రమే
3. 4 మాత్రమే 4. 1,3 మరియు 4

**78. పేదరికానికి వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాట సందర్భంలో ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. ప్రాపంచిక బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) వలె కాకుండా, నీతి ఆయోగ్ అభివృద్ధి చేసిన జాతీయ బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) ఆల్కైర్ ఫోస్టర్ (ఎఫ్) పద్ధతిని ఉపయోగించదు.
2. గ్రామీణ జనాభాతో పోలిస్తే పట్టణ జనాభాలో పేదరికం పెద్దగా క్షీణించింది.
3.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీలో (పిఎమ్‌జిఒకెపి) ఆహార ధాన్యాల హక్కుల కవరేజీ ఉంటుంది.
4. బహుమితీయ పేదరిక సూచి (ఎమ్‌పిఐ) ను బహిమితీయ పేదరికం మరియు పేదరికం యొక్క తీవ్రతను జోడించడం ద్వారా గణిస్తారు.

పై ప్రకటన /ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 1 మరియు 4 2. 3 మాత్రమే
3. 1 మరియు 3 4. ఏదీ చెల్లదు.

**79. పట్టణ అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి నిధికి (యుఐడిఎఫ్) సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. జి-సెక్ మార్కెట్ నుండి తీసుకోబడిన రిజర్వు బాండ్ల ద్వారా నిధి స్థాపించబడుతుంది.
2. టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో పట్టణ అవస్థాపన సౌకర్యాలను రూపొందించడానికి ఈ నిధి ప్రత్యేకంగా ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పొందబడు తుంది.
3. యుఐడిఎఫ్ కోసం అర్హత కలిగిన కార్యకలాపాలు గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క మిషన్లు మరియు కార్యక్రమాలకు అనుసంధానించబడి ఉంటాయి.
4. ఈ నిధి సమిష్టిగా మున్సిపల్ కో ఆపరేటివ్ బ్యాంకుల క్లస్టర్ ద్వారా నిర్వహించబడుతుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే 2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4 4. 2 మరియు 3

**80. భారతదేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు సంబంధించి, క్రింది ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. స్టార్టప్ అగ్రి-బిజినెస్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ కింద స్వీకరించబడిన దరఖాస్తుల ఎంపిక ప్రక్రియకు మేనేజ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్) కేంద్రం అధ్యక్షత వహించదు.
2. మార్గదర్శనం, సలహా, సహాయం, స్థితిస్థాపకత మరియు వృద్ధి (మార్గ్) అనేది ఎమర్జింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) (ఏఐ) సెక్టార్‌లో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడానికి ఒక ప్రత్యేకమైన వన్-స్టాప్ ప్లాట్ ఫారమ్.
3. స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ స్టార్టప్‌లకు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ ట్రయల్స్ నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
4. స్టార్టప్‌ల కోసం ఫండ్ ఆఫ్ ఫండ్స్ స్కీమ్ (ఎఫ్ఎఫ్ఎస్) అనేది సెబీలో రిజిస్టర్ చేయబడిన వివిధ ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులకు (ఏఐఎఫ్‌లు) సహకారం అందించడానికి ఉద్దేశించబడింది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 2 2. 2,3 మరియు 4
3. 3 మరియు 4 4. 1 మాత్రమే

**81. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్) లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) - జాతీయ ఉత్పత్తి అనేది ఆర్థిక కార్యకలాపాల వల్ల ఉత్పన్నమయ్యే అన్ని వస్తువులు సేవలను కొలుస్తుంది, అయితే జాతీయ ఆదాయం అనేది ఆర్థిక కార్యకలాపాల ఫలితంగా వచ్చే అన్ని ఆదాయాల మొత్తం. ఈ రెండూ పర్యాయపదాలు.

కారణం (ఆర్) -
వస్తువులు మరియు సేవల ఉత్పత్తి అనేది ముడిపదార్థాలతో పాటు మూలధనం మరియు శ్రమ వినియోగం ఫలితంగా ఏర్పడుతుంది మరియు ఇది స్వయంచాలకంగా ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్) (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమే, కాని (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**82. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)కు గల ప్రస్తుతం ఉన్న దృశ్యాలు మరియు సమస్యలకు సంబంధించి క్రింది ప్రకటనలో ఏది /ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. బాలి ఒప్పందంలోని శాంతి నిబంధన, అభివృద్ధి చెందుతున్న దేశాలు పబ్లిక్ స్టాక్ హోల్డింగ్ పథకాల కార్యక్రమాల కోసం 10% సీలింగ్ పరిమితిని మించకూడదని పునరుద్ఘాటిస్తుంది.
2. గ్రీన్ బాక్స్ ఉత్పత్తి నిర్ణయాలతో సంబంధం లేని నిర్మాతలకు నేరుగా చెల్లింపులను ఉపయోగించడాన్ని నిషేధిస్తుంది.
3. తగ్గింపు కట్టుబాట్లు అనేది 'మద్దతు యొక్క మొత్తం కొలత పరంగా వ్యక్తీకరించబడింది. ఇందులో అన్ని ఉత్పత్తి-నిర్దిష్ట మద్దతు మరియు ఉత్పత్తియేతర నిర్దిష్ట మద్దతు ఒకే చిత్రంలో ఉంటుంది.
4. సాధారణంగా కాషాయం పెట్టె (అంబర్ బాక్స్)లో ఉంచే ఏదైనా మద్దతు బ్లూబాక్స్‌లో ఉంచబడదు, ఒకవేళ మద్దతు రైతులకు ఉత్పత్తిని పరిమితం చేయాలని ఆదేశించినప్పటికీ.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మరియు 4 2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే 4. 1 మరియు 2

83. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి

ధృవీకరణ (ఎ) - బొగ్గును కడగడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది మరియు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. అయినప్పటికీ, భారతదేశంలో కడిగిన బొగ్గు వాడకం ఇప్పటికీ పరిమితం.

కారణం (ఆర్) - బొగ్గు వాషరీల పరిమిత స్థాపనకు విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని పెంచడం ద్వారా బొగ్గును కడగడం వల్ల మెరిట్ ఆర్డర్ షెడ్యూలింగ్ పరంగా ప్లాంట్‌లపై ప్రతికూల ప్రభావం పడుతుందనే భావన కారణంగా చెప్పవచ్చు.

1. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరిస్తుంది.
2. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**84. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. 10వ లక్ష్యాన్ని సాధించడానికి యువకులకు సమాన వేతనం మరియు మంచి పనిని ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సంస్కరణ అవసరం.
2. భారతదేశంలో యస్‌డిజిల పర్యవేక్షణను సులభతరం చేయడానికి నీతి ఆయోగ్ నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఎఫ్)ను అభివృద్ధి చేసింది.
3. మిషన్ లైఫ్ స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి రెండింటికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ మరియు పారిశ్రామిక విధానాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.
4. 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యము యస్‌డిజి4)లో పొందుపరచిన గ్లోబల్ సిటిజన్‌షిప్ భావన అనేది మెరుగైన లేబర్ మార్కెట్‌లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో దేశాలలో అనువైన పౌరసత్వ హక్కులను సూచించే సూచన పదం.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్నీ 2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే 4. 2 మరియు 4

**85. మానవ అభివృద్ధికి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిఎన్ఐ) ఒకే స్థాయిలో ఉన్న రెండు దేశాలు కానీ వివిధ మానవ అభివృద్ధి ఫలితాలతో ముగియడం అభివృద్ధి కంటే వృద్ధి యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.
2. అసమానతపై దేశం యొక్క స్కోర్ సర్దుబాటు చేయబడిన మానవ అభివృద్ధి సూచిక (ఐహెచ్‌డిఐ) ప్రజలలో అసమానత లేనప్పటికీ దాని మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) వలె ఉండదు.
3. లింగ అభివృద్ధి సూచిక (జిడిఐ)లో, 1 కంటే తక్కువ విలువలు పురుషుల కంటే మహిళలకు అధిక అభివృద్ధిని సూచిస్తాయి.
4. ప్లానెటరీ ప్రెషర్స్ - అడ్జస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పిహెచ్‌డిఐ) తరాల మధ్య అసమానత (ఇంటర్ జెనరేషన్ అసమానత) పై దృష్టి సారిస్తుంది, అదే విధంగా అసమానత - సర్దుబాటు చేసిన మానవ అభివృది సూచిక (ఐహెచ్‌డిఐ) తరంలోని వివిధ సమూహాల మధ్య అసమానత పై దృష్టి పెడుతుంది.
5. మానవ అభివృద్ధి నివేదిక 2021-22 ప్రకారం, ఒక కొత్త అనిశ్చిత సంక్లిష్టత ఏర్పడుతోంది, ఇందులో మూడు కొత్త ఆందోళనలు ఉన్నాయి. గ్రహాల మార్పులు, విస్తృతమైన సామాజిక పరివర్తనలు మరియు ధ్రువణ సమాజాలు.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 4 మరియు 5 2. 1,3 మరియు 5
3. 2 మరియు 3 4. 1,2 మరియు 4

**86. ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జోక్యాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిస్ట్రిక్ట్ హబ్ ద్వారా స్పెషలిస్ట్ సేవలను పొందేందుకు అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్నెస్ సెంటర్లలో టెలిమెడిసిన్ సౌకర్యం అందుబాటులో ఉంది.
2. కుటుంబ వైద్యుల పథకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో (పిహెచ్‌సి) అనుసంధానించాల్సిన అవసరం లేకుండా ఒక స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రణాళిక చేయబడింది.
3. కుటుంబానికి సంవత్సరానికి ఆదాయ పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరించబడినది.
4. ఆరోగ్య ఆసరా పథకం కొన్ని అర్హత షరతులతో ఆపరేషన్ అనంతరం జీవనోపాధి భత్యాన్ని అందించడానికి ఉద్దేశించబడినది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1. మరియు 4 2. 2,3 మరియు 4
3. 3 మరియు 4 4. 1,3 మరియు 4

**87. ఆంధ్రప్రదేశ్‌లో రవాణా మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. కృష్ణానదిపై ముక్త్యాల మరియు మద్దిపాడు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నదీ ప్రవాహ ప్రాజెక్టు ప్రతిపాదించబడినది.
2. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) నుండి సేకరించిన కార్పస్ ఫండ్‌తో భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడినది.
3. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఓడరేవులు మరియు పారిశ్రామిక కారిడార్ల వంటి వ్యూహాత్మక పెట్టుబడులకు సంబంధించి మాత్రమే అమలు చేయబడతాయి, కానీ సమాజ ఆస్తులకు సంబంధించి కాదు.
4. సేతు బంధన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్ ఓవర్ బ్రిడ్జ్‌లు అభివృద్ధి చేయబడు తున్నాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3 2. 4 మాత్రమే
3. 1 మరియు 4 4. 2 మాత్రమే

**88. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం 2023-27కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల ద్వారా కనీస సహకారం 25% సాధించడానికి
2. 2 వారాల్లో ఎండ్-టు-ఎండ్ ఫెసిలిటేషన్ అందించడానికి
3. సాధనకు సంబంధించిన పది ప్రాధాన్యతలను ఊహించడం
4. పెట్టుబడుల కోసం ప్లగ్ & ప్లే స్టేట్‌గా మారడం పై దృష్టి పెట్టడానికి
5. దరఖాస్తు అందిన తర్వాత 2 వారాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ లిమిటెడ్) (ఎపిఐఐసి) ద్వారా భూమి కేటాయింపును నిర్ధారించడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 5 2. 1, 2, 3 , 5
3. 5 మాత్రమే 4. 3 మరియు 4

**89. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా పాలసీ 2023 కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాబోయే ఐదేళ్ళలో 1 ఎమ్‌పిటిఎ (సంవత్సరానికి మిలియన్ టన్నులు) సామర్థ్యం వరకు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లేదా 2.0 ఎమ్‌టిపిఎ సామర్థ్యం వరకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవడం లక్ష్యం.
2. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ఆర్ఇడిసిఎపి) (కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, ఎ.పి. లిమిటెడ్) ఈ పాలసీ కింద నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.
3. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ద్రవ సత్రజని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.
4. థర్డ్-పార్టీ / పవర్ ఎక్స్ఛేంజ్ నుండి పునరుత్పాదక శక్తి మరియు/ లేదా బయోమాస్‌ని ఉపయోగించడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ / గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని పాలసీ నిషేధిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3 2. 1 మరియు 4
3. 1,2 మరియు 3 4. 3 మరియు 4

**90. ఆంధ్రప్రదేశ్ యొక్క సామాజిక - ఆర్థిక స్థితికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. ఎగుమతి ప్రోత్సాహకాల కోసం ఐకార్ - అరటి జాతీయ పరిశోధన కేంద్రం (ఎన్ఆర్‌సిబి), యొక్క ఉత్తమ రాష్ట్ర అవార్డును ఆంధ్రప్రదేశ్ గెలుచుకుంది.
2. సేవారంగం లోని కొన్ని ఉప రంగాల్లో పదే పదే తక్కువ రాబడుల కారణంగా ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి వృద్ధి రేటు ఇటీవలి కాలంలో క్షీణతను నమోదు చేస్తోంది.
3. 2023-24 ఫైనాన్షియల్ ఇయర్ కోసం ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి శాతం పరంగా రెవిన్యూ లోటు బడ్జెట్ ద్రవ్య లోటు కంటే ఎక్కువగా ఉంది.
4. భూకమతాలను రీసర్వే చేస్తున్నపుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించే సాంకేతికతను నిరంతరంగా పనిచేసే రిఫరెన్స్ స్టేషన్‌లు సాంకేతికతగా సూచిస్తారు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4 2. 2 మరియు 3
3. 2,3 మరియు 4 4. 2 మాత్రమే

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 61)1 | 62)4 | 63)2 | 64)2 | 65)1 | 66)1 |
| 67)2 | 68)3 | 69)3 | 70)1 | 71)3 | 72)1 |
| 73)1 | 74)1 | 75)1 | 76)3 | 77)2 | 78)2 |
| 79)1 | 80)3 | 81)1 | 82)3 | 83)1 | 84)3 |
| 85)1 | 86)4 | 87)3 | 88)2 | 89)1 | 90)1 |

సూర్య



నేటి నుంచి

# నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

- 25వతేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- 29న నామినేషన్ల ఉపసంహరణ
- జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఏప్రిల్ 18వతేదీ నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుందని, నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ఆమె ప్రారుంభించారు. అనంతరం నామినేషన్ల ప్రక్రియ, ఎన్నిలక సంసిద్ధతపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 18న సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి కర్నూలు పార్లమెంటు, కర్నూలు పార్లమెంటులో ఉండే ఏడు అసెంబ్లీ స్థాణాలు, నంద్యాల పార్లమెంటులో భాగంగా ఉండే పాణ్యం నియోజకవర్గానికి కూడా నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. 8అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 8మంది రిటర్నింగ్ అధికారులతోపాటు కర్నూలు పార్లమెంటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారింగా ఉండే తనతో సహా ఉదయం 11.00గంటల నుంచి నామినేషన్లు తీసుకోవడానికి సిద్ధంగా ఉంటామన్నారు. ఏప్రిల్ 25వతేదీ మధ్యాహ్నం 3.00గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్లను ఆదివా,ం ప్రభుత్వ సెలవు రోజుల్లో స్వీకరించే అవకాశం ఉండదన్నారు. నామినేషన్లు వేసే వారు మధ్యాహ్నం 3.00గంటలోపు



మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్

రావాలని, 3.00గంటల తర్వాత క్యూ లైన్‌లో ఉండే వారికి టోకెన్లు ఇచ్చి వారి నుంచి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత వస్తే నామినేషన్లు స్వీకరించమన్నారు. నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏప్రిల్ 26వతేదీన అబ్జర్వర్ల ఆధ్వర్యంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్క్రూటీని చేయడం జరుగుతుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణ 29వతేదీన ఉంటుందన్నారు. నామినేషన్ ఉపసంహరణ పూర్తయిన తర్వాత ప్రింటింగ్ చేయించడం, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈవీఎంలు, కమిషనింగ్ చేసుకోవడం, పీవో, ఏపీవోలకు మరోసారి శిక్షణ తరగతులను నిర్వహించడం లాంటి కార్యక్రమాలను ప్రణాళిక రూపొందించుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ శాతాన్ని గతంలో కంటే ఎక్కువగా తీసుకవచేచందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సివిజిల్ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడంలో గతంలో జిల్లా యావరేజ్ 64శాతం ఉండేదని, ఇప్పుడు 89శాతానికి పురోగతి తీసుకరావడం జరిగిందన్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్లకు తాగునీరు, షెడ్,


మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వీల్‌చైర్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల పోలింగ్ విధులకు కేటాయించని సిబ్బందితో ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, విధులు నిర్వహించలేమని మొదటి విడతలో 400మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 190మంది కేసులు జెన్యూన్‌గా ఉన్నందన వారికి మినహాయించడం జరిగిందని, అదే విధంగా మంగళవారం కూడా 800మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి జెన్యూన్‌గా ఉంటే తప్పకుండా మినహాయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సమాచారపౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు జయమ్మ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మీడియా నోడల్ అధికారి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

చూడ ముచ్చటగా ..

# రాములోరి కళ్యాణం

★ వైభవంగా పల్లకీ సేవ, ప్రభోత్సవం ★ ఊరూరా శ్రీరామనవమి సంబరాలు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రామనామము .. రామనామము.. రమ్యమైనది రామనామము అంటూ .. శ్రీరామ నవమి ఉత్సవాలను ఊరూర ఉత్సాహంగా.. భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.. ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతులతో పాటు సీతా రాములవారి ఉత్సవ విగ్రహాలకు కమణీయంగా కళ్యాణం నిర్వహించారు. రాములవారి దేవాలయాలతో పాటు హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి.. సరిగ్గా భద్రాధిలో జరిగిన కళ్యాణ సమయాన సీతారాములకు ఆయా ఆలయాల్లో భక్తులకు కనువిందు చేసేలా రామ నామస్మరణతో కళ్యాణం జరిపారు.. ఈ సందర్భంగా రామనామంతో ఆలయాలు మారుమ్రోగాయి.. ఎమ్మిగనూరు





మండలం దైవందిన్నెలో శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతి ఏటా మాదిరిగానే జాతరను నిర్వహించారు.. మహారథోత్సవం రమణీయంగా కొనసాగించారు. పట్టణంలో ఆయా దేవాలయాల ఆద్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వాడవాడల పల్లకి ఉత్సవం కనువిందుగా జరిగింది.. నందవరం మండలం నాగులదిన్నెలో కళ్యాణం మహోత్సవాన్ని తిలకించేందుకు భారీగా తరలి వచ్చిన భక్తుల మద్య రామ నామస్మరణతో కనుల పండుగగా కొనసాగింది. ప్రతాప్ రంగయ్యశెట్టి ఇంటి నుండిను కళ్యాణ ఉత్సవానికి ముత్యాల తలంబ్రాలు.. పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు. ఈ ఏడాది గ్రామంలో నూతనంగా ప్రభోత్సవం చేపట్టారు. ఈ ఉత్సవాన్ని అశేషంగా భక్తులు తరలివచ్చి తిలకించారు.. ఉత్సవమూర్తులు భక్తులకు దర్శనబాగ్యం కలిపించారు. యువత ఉత్సాహం చూపడంతో గ్రామంలో పండగ వాతావరణం చూడముచ్చటగా కనిపించింది. ఆయా ఆలయాలలో భక్తులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోట ఆంజినేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.


స్వామివార్ల కళ్యాణ మహోత్సవ దృశ్యం

## ఘనంగా సీతారాముల వారి కళ్యాణం

- హనుమధ్ వాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి పండుగను పురష్కరించుకొని సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయంలో వెలసిన మూల విరాట్‌లు అయిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివార్లకు విశేష ద్రవ్యాలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని అభిషేక మండపంలో శ్రీ సీతారాముల వారిని కొలువుదీర్చి వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మల వేదమంత్రాలతో స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు కన్నుల పండువగా విశేషంగా నిర్వహించారు. ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి, దాతలు అవ్వారు గౌరినాథ్, సరస్వతి దంపతులను కంకణదారులను చేసి కళ్యాణ మహోత్సవ క్రతూలను నిర్వహించారు. భక్తులకు వడపప్పు, పానకం తీర్థ ప్రసాదాలుగా అందజేశారు.


హనుమధ్ వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**హనుమధ్ వాహనంపై గ్రామోత్సవం :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ స్వామివార్లకు హనుమధ్ వాహనంపై గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం సాయంకాలం సమయంలో స్వామివార్లను ఆంజనేయ స్వామి వాహనంపై కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. అనంతరం మహానంది గ్రామంంలోని ఈశ్వర్‌నగర్, దేవస్థానం కాలని, పార్వతీపురం కాలనీలలో ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులు వడపప్పు, పానకం ప్రసాదంగా సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్కబోయిన ప్రసాద్, ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీరిపోవాలి

**శ్రీరాముడిని కోరుకున్నానన్న కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ పాల్గొన్నారు. ముందుగా కొత్తపేట కోదండ రామ స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్నారు. అనంతరం షరాఫ్ బజార్, పాతబస్టాండు, మించిన్ బజార్, పూలబజార్, దండగేరి, పెద్ద పడఖానా, బాపూజీ నగర్, బుధవారపేట, శ్రీరామ్ నగర్, బి.క్యాంపు విజ్ఞాన మందిర్, అరోరా నగర్ రాజరాజేశ్వరి ఆలయం, సీతారాం నగర్, పాతబస్టాండులోని ఆలయాలను సందర్శించారు. అక్కడ నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం భక్తులకు భోజనం వడ్డించారు. కర్నూలు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తాను కోరుకున్నట్లు టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న నీటి



కష్టాలు తీరిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కర్నూలు ఇంచార్జి సూర్యప్రకాశ్, జనసేన ఇంచార్జి అర్షద్, తదితరులు పాల్గొన్నారు.